TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం ఫిబ్రవరి 1, 2026 | సంపుటి :01 | సంచిక :17 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## గగన్‌యాన్.. మానవరహిత మిషన్ కోసం 8వేల టెస్టులు: ఇస్రో



భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. ప్రాజెక్టులో భాగంగా మానవ రహిత రాకెట్‌ను నింగిలోకి పంపేందుకు సిద్ధమవుతున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పరీక్షించిన 8వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని వెల్లడించారు.

## అధికారంలోకి వస్తే.. 45 రోజుల్లో సరిహద్దుల్లో కంచె: అమిత్ షా



# బడ్జెట్ అంటేనే..

## పన్నులు, రాయితీలు..కోతలు..!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు.. కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది.


పేజి 2లో




## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం



ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు



## ఏప్రిల్ 30 నాటికి.. అయోధ్య రామాలయ పనులు పూర్తి

ఉత్తర్‌ప్రదేశ్ అయోధ్యలోని రామాలయ నిర్మాణానికి చెందిన మిగిలిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఏప్రిల్ 30 నాటికి నిర్మాణ పనులు పూర్తవుతాయని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు.
విలేకరులతో మిశ్రా మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి ఎల్ అండ్ టీ, టీసీఎస్ కంపెనీలు మూడేళ్ల కాలానికి ఒప్పందం చేసుకున్నాయని తెలిపారు. మిగిలిన పనుల నిమిత్తం కంపెనీలకు చెందిన బృందాలు ఆలయం వద్ద విధులు నిర్వర్తిస్తాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ.19 వందల కోట్లు అవుతుందని, ఇప్పటివరకు రూ.16 వందల కోట్లు చెల్లించామని వెల్లడించారు. ఏప్రిల్ 30 నాటికి పేపర్ వర్క్, బిల్లు చెల్లింపులు కూడా పూర్తవుతాయన్నారు. ఆ తర్వాత ఆలయం శ్రీరామ జన్మభూమి ఆలయ ట్రస్ట్ పరిధిలోకి వస్తుందన్నారు.నగర శైలిలో నిర్మిస్తోన్న ఈ రామమందిరం 2.7ఎకరాల్లో విస్తరించి ఉంది. 380 అడుగుల పొడవు, 250 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మిస్తున్నారు. మొత్తంగా 392 స్తంభాలు, 44 ద్వారాలు ఉంటాయి. అయోధ్యలో రెండేళ్ల క్రితం బాలరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగిన సంగతి తెలిసిందే.

## గోడకు నోటీసులు అంటించి..

### పైశాచిక ఆనందం పొందారు: కేటీఆర్



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు."తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం.

పేజి 2లో

# ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే: సీఎం రేవంత్

### తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది.

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.
"ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి" అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు.



# సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

### కెటిఆర్, హరీష్ రావులతో పాటు న్యాయనిపుణల సలహాలు

### సిట్ విచారణకు హాజరుపై తొలగని ప్రతిష్టంభన



ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నేతలు, న్యాయవాదులతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు శు క్రవారం నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. ఆదివారం నాటి సిట్ విచారణ అంశంపై చర్చిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

పేజి 2లో

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం: మంత్రి పార్థసారథి

అమరావతి: వైకాపా నేత అంబటి రాంబాబుపై మంత్రి పార్థసారథి, తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు తండ్రిని ఉద్దేశించి అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని పార్థసారథి విమర్శించారు. "అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడింది. బేషరతుగా క్షమాపణలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు.

పేజి 2లో



## తెలంగాణపై ప్రధానికి చిన్నచూపు..

### ఈసారైనా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి: పొన్నం



# సంపాదకీయం

## సివిల్ సర్వీసుల్లో అగ్నిపరీక్షలు

జీవితంలో ఎప్పుడూ రెండు దార్లు మన ముందుంటాయి. ఒకటి విశాలమైనది-- సులభంగా వెళ్ళగలిగినదే కానీ వినాశనం వైపు నడిపిస్తుంది. రెండవది ఇరుకైన దారి-- వెళ్ళడం కష్టమే అయినా జీవితాన్ని గౌరవప్రదంగా, ప్రశాంతంగా సాగించే అవకాశాన్నిస్తుంది. ఈ రాశుల వారికి గుడ్ న్యూస్.. ఇకపై తిరుగు లేదు!

ఢిల్లీలో ఘోరం.. మహిళా కమాండోను కొట్టి చంపిన భర్త..
స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోంది: మంత్రి
టీ20 వరల్డ్ కప్-2026 నుంచి బంగ్లా ఔట్.. తొలిసారి స్పందించిన
దానం నాగేందర్ కేసు విచారణ.. పాడి కౌశిక్‌రెడ్డి ఏమన్నారంటే
వచ్చే బడ్జెట్లో బంగారం కొనుగోళ్ల మీద పాన్-ఆధార్ పరిమితి పెంచ
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితకు ప్రధాని మోదీ ఘన ని
పీటీ ఉష కుటుంబంలో విషాదం.. భర్త శ్రీనివాసన్ కన్నుమూత
నిరుద్యోగులకు ఏపీ సర్కార్ శుభవార్త.. ఉగాది నాటికి..
రేవంత్ నయా రికార్డ్.. హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ పొందిన తొ
మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళి
మైక్రోసాఫ్ట్‌కు షాక్.. 424 బిలియన్ డాలర్లు ఆవిరి!
మహాత్మునికి సీఎం చంద్రబాబు ఘన నివాళి

ఈ రాశుల వారికి గుడ్ న్యూస్.. ఇకపై తిరుగు లేదు!
ఢిల్లీలో ఘోరం.. మహిళా కమాండోను కొట్టి చంపిన భర్త..
స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోంది: మంత్రి
టీ20 వరల్డ్ కప్-2026 నుంచి బంగ్లా ఔట్.. తొలిసారి స్పందించిన
దానం నాగేందర్ కేసు విచారణ.. పాడి కౌశిక్‌రెడ్డి ఏమన్నారంటే
వచ్చే బడ్జెట్లో బంగారం కొనుగోళ్ల మీద పాన్-ఆధార్ పరిమితి పెంచ
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితకు ప్రధాని మోదీ ఘన ని
పీటీ ఉష కుటుంబంలో విషాదం.. భర్త శ్రీనివాసన్ కన్నుమూత
నిరుద్యోగులకు ఏపీ సర్కార్ శుభవార్త.. ఉగాది నాటికి..
రేవంత్ నయా రికార్డ్.. హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ పొందిన తొ
మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళి
మైక్రోసాఫ్ట్‌కు షాక్.. 424 బిలియన్ డాలర్లు ఆవిరి!
మహాత్మునికి సీఎం చంద్రబాబు ఘన నివాళి

నేను పదవీ విరమణ చేసి పదిహేనేళ్ళు అయ్యింది. ఈ కాలంలో నాకు బాగా సంతృప్తినిచ్చిన పని-- సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయిన మార్గదర్శనం చేయడం. ఆ ప్రయత్నాల్లో భాగంగా నేను వాళ్ళకు ప్రధానంగా చేసే సూచన-- నిజాయితీ, నైతిక ప్రవర్తనల గురించే. ఆకర్షణీయమైన జీతభత్యాలు, సమాజంలో హోదా, గుర్తింపులు మాత్రమే కాదు, మరే ఇతర వృత్తిలో లేని విధంగా-- ఒక మంచి పని చేసే అవకాశం, అధికారం సివిల్ సర్వీసు ఉద్యోగికి ఎప్పుడూ చేతిలో ఉంటాయి.

అఖిల భారత సర్వీసు ప్రాముఖ్యాన్ని మన రాజ్యాంగం మాత్రమే ప్రస్తావించింది. ప్రపంచంలో మరే దేశ రాజ్యాంగంలో కనపడని ప్రత్యేకత ఇది. ఇంత తిరుగులేని ఆకర్షణ, దానికి తోడు పూర్తి భద్రత మీకు అండగా ఉన్నప్పుడు... ఇక భయమెందుకు ప్రలోభాల కోసం కక్కుర్తి ఎందుకు అని అడుగుతుంటా ఆ యువతీయువకులను, కాబోయే సివిల్ సర్వీస్ అధికారులని. రాజకీయాలు, అకౌంటెన్సీ, న్యాయ వ్యవహారాలు, వైద్యం, వ్యాపారం, పరిశ్రమలు, వైజ్ఞానిక రంగం... సివిల్స్ మాత్రమే కాదు... ఏ రంగంలో అయినా ఈ రెండు అడ్డంకులూ అనుక్షణం అగ్నిపరీక్షలు పెడుతూనే ఉంటాయి. ఈ సవాళ్ళను అధిగమించే సామర్థ్యం మీరు ప్రదర్శిస్తే... అది మీ వృత్తి జీవితాన్ని ఫలప్రదం చేయడంతో పాటూ సమాజంలో మీకో ఉన్నత స్థానం కల్పిస్తుంది, అని వాళ్ళకి చెబుతూ ఉంటాను.

మన దేశం చేసుకున్న అదృష్టం ఏమిటంటే... ప్రతి రంగంలోనూ ఎక్కువ మంది బాగా కష్టపడతారు. నీతి, నిజాయితీతో మెలగుతుంటారు. దేశం పట్ల, ప్రజల పట్ల ప్రేమాభిమానాలతో పనిచేసే వాళ్ళయి ఉంటారు. అదృష్టవశాత్తూ నేను కూడా ఈ కోవకు చెందినవాడిగానే భావించుకుంటా. ప్రలోభాలు, ఒత్తిడులు నా ఉద్యోగ జీవితంలో ఎన్నోసార్లు నాకు అగ్నిపరీక్ష పెట్టాయి.

రాష్ట్రపతిగా ఉన్న జ్ఞానీ జైల్‌సింగ్ గుండె ఆపరేషన్ కారణంగా 45 రోజులు విధులకు దూరంగా ఉండాల్సి వచ్చింది. అప్పుడు ఉప రాష్ట్రపతిగా ఉన్న హిదాయతుల్లాని ఆయన స్థానంలో పనిచేయమన్నారు. అంటే రాష్ట్రపతి హోదాలో.. అని హిదాయతుల్లా గారి భావన. (గతంలో ఆయన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నప్పుడు.. రాష్ట్రపతి పదవికి వి.వి.గిరి రాజీనామాతో ఖాళీ ఏర్పడింది. అప్పుడు హిదాయతుల్లాను తాత్కాలిక రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించమన్నారు. తాత్కాలిక రాష్ట్రపతి.. అన్న పదవి రాజ్యాంగంలో ఉండదు అని చెప్పి... రాష్ట్రపతి హోదాలోనే ఆ విధులు నిర్వర్తించారు. దాంతో ఇది కూడా అలాగే అని ఆయన అభిప్రాయపడి ఉండవచ్చు.) అప్పుడు ఆయనకు సెక్రటరీగా ఉన్న నేను దానితో విభేదించాను. గతంలో లాగా ఇప్పుడా పదవి ఖాళీ కాలేదు, కాబట్టి జైల్ సింగ్ తిరిగొచ్చేదాకానే కాబట్టి.. 'రాష్ట్రపతి విధులు నిర్వర్తించే ఉపరాష్ట్రపతి' గానే మీరుంటారు... అని స్పష్టం చేసాను. దానికి ఆయన వెటకారంగా "అంటే నేను వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా డిస్చార్జింగ్ ది డ్యూటీస్ ఆఫ్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా... అని రబ్బరు స్టాంపు తయారు చేయించుకుని సంతకాలు పెట్టాలా" అని అడిగారు. అప్పుడు నేను-- "జైల్ సింగ్ పదవిలో ఉన్నప్పుడే మీరు కూడా రాష్ట్రపతి హోదాలో ఉండడం.. అంటే ఇద్దరు రాష్ట్రపతులు ఉన్నట్లు కదా.. దానికి రాజ్యాంగం ఒప్పుకోదు కదా!" అని చెప్పి వచ్చేసాను. అప్పుడు లా సెక్రటరీగా ఉన్న పేరిశాస్త్రిని ఉపరాష్ట్రపతి సంప్రదిస్తే.. "ఈ విషయంలో ఈ అధికారి తెలిపిందే కరెక్ట్" అని చెప్పారు.

హిదాయతుల్లాకు నా సలహా రుచించకపోవచ్చు, ఆయన నొచ్చుకుని కూడా ఉండవచ్చు. కానీ ఆయనంటే నాకు అపారమైన గౌరవం. ఆయన పండితుడు, పెద్దమనిషి, నిజాయితీపరుడు... అయినా మేం రూల్స్‌కు బందీలం కదా! రేపు చరిత్రకారులు హిదాయతుల్లా వంటి వారిని నిందించకుండా కాపాడవలసిన గురుతర బాధ్యత మామీదే ఉంటుంది కదా!ఒకసారి ముఖ్యమంత్రి చంద్రబాబు పిలిపిస్తే కేంద్ర సర్వీసులో ఉన్న నేను రాష్ట్రానికి తిరిగివచ్చి ప్రధాన కార్యదర్శిగా పదవిని చేపట్టిన మొదటి వారంలోనే.. ఒక చిన్న విషయంపై ఆయనతో ముఖాముఖి తలపడాల్సి వచ్చింది. అలవాటు ప్రకారం ఆయన చాలా విసుగ్గా "మీ హనీమూన్ (పదవి తాలూకు కొత్తదనం) ముగిసింది. ఇక పనిమీద శ్రద్ధపెడితే మంచిది. ఇక్కడ ప్రతిదీ తలాతోక లేకుండా గందరగోళంగా ఉంది" అనడంతో అవాక్కయ్యా.

ఆత్మాభిమానం దెబ్బతినడంతో రోషాన్ని నిగ్రహించుకుంటూ "నేనెప్పుడూ చీఫ్ సెక్రటరీ పదవి కావాలని తాపత్రయపడలేదు" అన్నాను. ఆయన ఏడేళ్ళ పదవీకాలంతో పోలిస్తే నేను అక్కడికి వెళ్ళి వారం రోజులు కూడా కాలేదు. అప్పటివరకూ నేనెప్పుడు మా అమ్మానాన్నలతో కానీ, టీచర్ల దగ్గర కూడా ఇలా మాటలు పడలేదు. "ఇప్పటికి నా సర్వీసు 35 ఏళ్ళు పూర్తయింది. మహా అయితే మరో రెండేళ్ళు మిగిలి ఉందేమో. దాన్ని కూడా వదులుకుని హాయిగా... గడచిన సర్వీసుకాలపు జ్ఞాపకాలతో రిటైరయిపోతా. ఇప్పటికిప్పుడే నా రాజీనామా ఇచ్చేస్తా" అని చాలా ప్రశాంతంగానే అయినా విస్పష్టంగా చెప్పి బయటకు వచ్చేశా. ఆయన నొచ్చుకున్నట్లున్నారు. వెంటనే ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్వీ ప్రసాద్‌ను నా వెనకే పంపారు. ఆ చర్చలప్పుడు ప్రసాద్ కూడా అక్కడే ఉన్నారు. ప్రసాద్ నాకు సర్దిచెప్పి తిరిగి అక్కడికి తీసుకెళ్ళారు. ఇష్టం లేకపోయినా వెళ్ళా. ముఖ్యమంత్రి చిరునవ్వు నవ్వి, జరిగిన దానికి పశ్చాత్తాప ధోరణిలో.. "నాకు మరో ఉద్దేశం ఏదీ లేదు. ఆ మాటలను నేను మీరనుకున్న అర్థంలో అనలేదు. ఒకవేళ మిమ్మల్ని మనస్తాపానికి గురి చేసి ఉంటే సారీ. వాటిని పట్టించుకోకండి. మీ పని మీరు చేసుకోండి. నా సపోర్టు మీకు ఎంతగా ఉంటుందో మీరే చూస్తారు" అన్నారు. అప్పటికి నేను కూడా చల్లబడ్డా.. అంతకుముందు తొందరపడి నేనలా అతిగా ప్రవర్తించినందుకు నొచ్చుకున్నా. మేం షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నాం. దాని తరువాతే ప్రధాన కార్యదర్శిగా నా అసలు విధి నిర్వహణ మొదలయింది.సాధారణంగా ప్రభుత్వ ఫైళ్ళు రెండు రకాలుగా ఉంటాయి... ఒకటి కరెంట్ ఫైల్-- అంటే నడుస్తున్న విషయానికి సంబంధించిన సంప్రదింపులతో ఉండేది. మరొకటి నోట్ ఫైల్-- దానిని పరిశీలించిన వారి అభిప్రాయాలు, సిఫార్సులు, తుది నిర్ణయం వంటివి ఉంటాయి. నోట్ ఫైళ్లలో సెక్రటేరియట్‌లోని సంబంధిత విభాగంలో నాలుగు గోడల మధ్య జరిగే ఆంతరంగిక విషయాలు రికార్డయి ఉంటాయి. తప్పనిసరి పరిస్థితుల్లో మినహా వీటిని కోర్టులకు సమర్పించరు. ఒకసారి అలా కోర్టుకు ఎందుకో అనుమానం వచ్చి నోట్ ఫైల్ తెప్పించుకుని వాస్తవ పరిస్థితి అర్థం చేసుకుంది. ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా, పిటిషనర్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అంటే ఫైల్లో నేను చేసిన సిఫార్సును కోర్టు సరయినదిగా భావించి, నాకు వ్యతిరేకంగా ఉత్తర్వులు జారీ చేసిన మంత్రి నిర్ణయాన్ని కొట్టివేసిందన్నమాట. నిజానికి నా అంచనాలకు భిన్నంగా తీర్పు వచ్చినా... నా విధులు నేను నిర్వర్తించా. న్యాయం జరిగింది. ప్రభుత్వ కార్యకలాపాలన్నీ అంత పకడ్బందీగా తనిఖీలకు అనుకూలమైన ఏర్పాట్లతో ఉంటాయి. మరో సందర్భంలో అదే మంత్రి ఒక ఉత్తర్వు ఇచ్చారు. అది ప్రజోపయోగకరం కాదని నాకు అనిపించింది. దాన్ని ఆయన దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో-- పరిపాలనకు సంబంధించిన నిబంధనావళి(బిజినెస్ రూల్స్)ని ఆశ్రయించి ఆ మేరకు ప్రధాన కార్యదర్శి ద్వారా మంత్రి ఉత్తర్వులపై 'సమీక్ష' కోరా. తన ఉత్తర్వుల్లో బలం లేకపోవడం, పైగా ఆ ఫైలు ముఖ్యమంత్రి వద్దకు పోతుందన్న విషయం తెలిసి ఉండడంతో ఆయన కూడా చల్లబడ్డాడు. ఇవి ఇరుపక్షాలకీ మనసును కష్టపెట్టే విషయాలే అయినా... ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నేను అంత కచ్చితమైన వైఖరి చూపాల్సి వచ్చింది.

# బడ్జెట్ అంటేనే..

# పన్నులు, రాయితీలు..కోతలు..!

మొదటి పేజీ తరువాయి

యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్దంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

## తెలంగాణపై ప్రధానికి చిన్నచూపు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించేలా రాష్ట్ర భాజపా ఎంపీలు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు ఏం కావాలో ఎప్పటి నుంచో అడుగుతున్నామని తెలిపారు. తెలంగాణపై ప్రధాని మోదీ చిన్నచూపు చూస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ పుట్టుకనే ప్రధాని మోదీ అవమానించారని విమర్శించారు. ఆర్ఆర్ఆర్, మెట్రోకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు."కేంద్రం నుంచి ఏమీ అడగబోమని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అహంకారంగా మాట్లాడింది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేంద్రంతో సయోధ్య కోరుకుంటోంది. బడ్జెట్‌లో మా ప్రతిపాదనలను కేంద్రం అంగీకరించాల్సిందే. తెలంగాణ ఎంపీలు రాష్ట్రం కోసం పోరాడాలి. భారత ఫ్యూచర్ సిటీకి కేంద్రం సహకరించాలి. రాష్ట్ర పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపాలి" అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## గగన్‌యాన్.. మానవరహిత మిషన్ కోసం 8వేల టెస్టులు: ఇస్రో

మొదటి పేజీ తరువాయి

విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవ రహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరిలో ఉంటుందన్నారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందన్నారు.మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో 'వ్యోమమిత్ర'రోబోను పంపనున్నారు. 2027లో చేపట్టనున్న గగన్‌యాత్రకు వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన సంగతి తెలిసిందే.

## అధికారంలోకి వస్తే.. 45 రోజుల్లో సరిహద్దుల్లో కంచె: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ప్రయోజనాలు పొందడం కోసం చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, అవినీతిని వ్యవస్థీకృతం చేయడం, సరిహద్దు భద్రతా చర్యలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని మండిపడ్డారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బ్యారక్‌పుర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. తాము అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో రాష్ట్రంలో సరిహద్దు కంచె వేస్తామన్నారు."పశ్చిమ బెంగాల్‌లో చొరబాట్లు జరుగుతున్న తీరు దేశమంతటికీ ప్రధాన సమస్యగా మారింది. కోర్టు ఆదేశాల తర్వాత కూడా బార్డర్ ఫెన్సింగ్ కోసం బీఎస్ఎఫ్‌కు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించడం లేదు. ఎందుకంటే.. చొరబాటుదారులను ఆ పార్టీ ఓటు బ్యాంకుగా చూస్తోంది. రాష్ట్ర పోలీసులు, అధికారులు అక్రమ వలసలను అడ్డుకోవడం లేదు. దీంతో నకిలీ ప్రతాలతో వాళ్లంతా దేశమంతా వెళ్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో దేశ భద్రత కోసం బెంగాల్‌లో భాజపా గెలుపు ఎంతో అవసరం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం: మంత్రి పార్ధసారథి

మొదటి పేజీ తరువాయి

వారు కూడా ఛీకొడతారు: వర్ల

అంబటి రాంబాబు చరిత్ర ప్రజలకు తెలుసని, సభ్య సమాజం సిగ్గుపడేలా చంద్రబాబు గురించి అంబటి మాట్లాడారని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి అసభ్య వ్యాఖ్యలు చంద్రబాబు ఔన్నత్యాన్ని ఏమాత్రం తాకలేవని వర్ల అన్నారు. అంబటి మాటలు వింటే అతడికి సభ్యత, సంస్కారాలు లేవని అర్థమవుతుందని విమర్శించారు. అంబటి పదజాలాన్ని అతడి భార్యాబిడ్డలు కూడా ఛీకొడతారని వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. భారతి గురించి మాట్లాడిన నేతను అరెస్ట్ చేయించి రిమాండ్‌కు పంపామని.. ఇప్పుడు అంబటిపై ఏం చర్యలు తీసుకుంటారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా రాజకీయ పార్టీనా రౌడీల పార్టీనా అసాంఘిక శక్తులకు అడ్డానా అని వర్ల రామయ్య తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967-69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్ లను సమర్పించారు. వీరిద్దరూ వేరు వేరు ప్రధానుల హయాంలలో ఈ బడ్జెట్ లను ప్రవేశ పెట్టారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా 9బడ్జెట్ లను ప్రవేశపెట్టి.. ఒకే ప్రధాని హయాంలో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించనున్నారు. 2020 ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రజెంటేషన్ 2 గంటల 42 నిమిషాల పాటు చేసి అత్యంత పొడవైన బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును నెలకొల్పారు. ఆ సమయంలో ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగానే తన ప్రసంగాన్ని ముగించారు. 1977లో హిరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన తాత్కాలిక బ్జడెట్ ప్రసంగం ఇప్పటివరకు అతి చిన్నదిగా ఉంది. ఇందులో 800 పదాలు మాత్రమే ఉంటాయి.

## సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

మొదటి పేజీ తరువాయి

అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్‌లోనే విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. దీంతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద హడావుడి నెలకొంది. సిట్ నోటీసులపై మాజీ సీఎం కేసీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. నందినగర్ నివాసంలో సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తనని విచారించవచ్చన్న విజ్ఞప్తిని తిరస్కరించి నందినగర్ కే రావాలని సిట్ అధికారులు అంటున్నారు. సిట్ నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం కేసీఆర్ తీసుకుబోయే నిర్ణయంపై ఉత్కంఠ చెలరేగుతుంది. .అయితే ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో గులబీ బాస్ కేసీఆర్ సమావేశం అయ్యారు. ఫామ్ హౌస్ లోనే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు ఉన్నారు. నేడు మరోసారి బిఆర్ఎస్ కీలక నేతలతో కెసిఆర్ సమావేశం సమావేశం అయ్యారు. మరోవైపు ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ పార్టీలో చేరికల ప్రోగ్రాం కొనసాగుతుంది. కేటీఆర్ సమక్షంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పుకోనున్నారు.

## గోడకు నోటీసులు అంటించి..

మొదటి పేజీ తరువాయి

ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారు" అని కేటీఆర్ మండిపడ్డారు.అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు.



భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 1, 2026

# రమణి మాల్యాల ఫిర్యాదుపై హైడ్రా స్పందన



- డిసెంబర్ 18న హైడ్రాకు రమణి మల్యాల ఫిర్యాదు
- సర్వేనెంబర్301 ప్రభుత్వ భూమిని రక్షించిన హైడ్రా
- బాచుపల్లి కృష్ణజ హిల్స్ ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్
- ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి హర్షం








**బాచుపల్లి, జనవరి31**
ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన హైడ్రా చేస్తున్న చర్యలు హర్షణీయమని ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ రమణి మాల్యాల పేర్కొన్నారు. గత నెల డిసెంబర్18న బాచుపల్లి కృష్ణజ హిల్స్ 301 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ స్థలం కబ్జాలు చేస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా కమిషనర్ పరిశీలించిన అనంతరం ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని హైడ్రా అధికారులకు ఆదేశించడంతో శనివారం బాచుపల్లిలోని కృష్ణజ హిల్స్ సర్వే నెంబర్ 301 ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా టీమ్ జేసిబిల సహాయంతో ఫెన్సింగ్ వేయడం చేపట్టారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ అధ్యక్షురాలు రమణి మాల్యాల మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాలుగా ఈ స్థలాన్ని కొంతమంది రాజకీయ నాయకుల నుంచి కబ్జాకోరుల నుంచి కాపాడుకుంటూ వచ్చామని, గత రెండు సంవత్సరాలుగా వికాస్ స్కూల్ యాజమాన్యం వారు బస్ పార్కింగ్ చేయడం వల్ల కబ్జాలు ఆగాయి కానీ స్కూల్ యాజమాన్యం వాళ్లు మాకు బస్సు పార్కింగ్ కి స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని తెలిసిన వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గత నెల 18న ప్రభుత్వ స్థలాన్ని కాపాడటానికి వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగిందని, ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి, రాజకీయ నాయకులు చేతుల్లోకి ప్రభుత్వ స్థలం ఆస్తులు వెళ్లకుండా కాపాడాలని కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్తులు కాలనీ ప్రజలకి ప్రజాప్రయోజనానికి ఉపయోగపడేలా పార్కులు, ప్రభుత్వ పాఠశాల, ఆస్పత్రి వంటి వాటికి వినియోగించాలని సూచించడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, వారి టీమ్ కు ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

# ఫీజు బకాయిలను ఈవిద్యార్థులకు వెంటనే విడుదల చేయాలి



**భారతీయ వెలుగు జనవరి 31**
రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వడ్ల కృష్ణ విద్యార్థుల కష్టాలను గుర్తించి వాళ్ళు గత ప్రభుత్వాన్ని నుండి విడుదలకాకుండా ఉన్నఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

# భక్తి,సమానత్వానికి ప్రతీక సత్తెమ్మ తల్లి జాతర: ఎమ్మెల్యే నల్లమిల్లి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/కొప్పవరం):**
భక్తి,విశ్వాసం,పురాతన సాంప్రదాయాల సమ్మేళనంగా సాగుతున్న సత్తెమ్మ తల్లి జాతర భక్తికి,సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శనివారం అనపర్తి మండలం కొప్పవరం లో రెండేళ్లకోసారి జరిగే కర్రి వారి సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల్లో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధించాలని మల్లిడి వెంకట కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు మొక్కుకున్న "మేకపోతు"ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని సత్తెమ్మ తల్లికి సమర్పించి మొక్కు చెల్లించి అనంతరం తల్లిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ వేషాలు వేసి జోలె పట్టి బిక్షమెత్తగా వచ్చిన సొమ్ము అమ్మవారికి కానుకగా సమర్పించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు.

# చంద్రబాబుపై అంబటి రాంబాబు బూతులు -- మారరుగా!



బూతులు మాట్లాడిన వైసీపీ నేతల్ని ప్రజలు పాతాళంలోకి తొక్కి పైన మట్టిపోశారు. అయినా వారు మాత్రం తమ బూతుల్ని మాత్రం వదిలి పెట్టడం లేదు. ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై అత్యంత ఘోరమైన బూతులతో విరుచుకుపడ్డారు అంబటి రాంబాబు. ఆయన మాటలు విని పోలీసులు కూడా అవాక్కవ్వాల్సి వచ్చింది.
గుంటూరు గోరంట్ల వద్ద టీడీపీ నేతలు లడ్డూ కల్తీ వ్యవహారంపై ఓ ఫ్లెక్సీ పెట్టారు. ఆ ఫ్లెక్సీ నిజాలను ప్రజలకు చెప్పేలా ఉందని దాన్ని తొలగిస్తామని అంబటి రాంబాబు ప్రకటించారు. గుంటూరు ఇంచార్జ్ అని చెప్పుకోవడమే కానీ ఆయనను గుర్తించేవారు లేకపోవడంతో హడావుడి చేయడానికి ఈ ఫ్లెక్సీని ఓఅవకాశంగా మార్చుకున్నారు. గోరంట్లలోని ఓ ఆలయం వద్దకు వెళ్లి అక్కడి నుంచి ఫ్లెక్సీ తీస్తామని బయలుదేరారు. అయితే టీడీపీ కార్యకర్తలు అక్కడ పెద్ద ఎత్తున గుమికూడి ఉండటంతో పోలీసులు ఆయనను అక్కడ్నుంచి పంపేశారు.
ఇలా పంపుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా కారులో నుంచి తల బయటపెట్టి ఓ టీవీ చానల్ ప్రతినిధిని పిలిపించుకుని చంద్రబాబు, ఆయన కుటుంబం మొత్తంమపై బండబూతులందుకున్నారు. ఆయన మాటలు విని అక్కడున్నవారు అవాక్కయ్యారు. వీరికి ప్రజలు బుద్ధి చెప్పినా... సిగ్గు రాదని మండిపడుతున్నారు. చేతకాని రాజకీయాలు చేస్తూ బూతులు అందుకుంటున్నారు. ఐదు సంవత్సరాల పాలనా కాలంలో చేసింది అదే.. ఇప్పుడు పరిస్థితి కాస్త మెరుగుపడిందని అనుకుంటే ఉద్దేశపూర్వకంగా మళ్లీ బూతులందుకుంటున్నారు. వీరికి బూతులతో సమాధానం చెప్పడం కన్నా... కర్రు కాల్చి వాతలు పెట్టినట్లుగా ట్రీట్ మెంట్ ఉండాలన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# లక్ష్యసాధనలో విద్యార్థులు ముందుండాలి

**– ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి. నరేష్ రెడ్డి**



**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 31:**
విద్యార్థులు సరైన లక్ష్యాల్ని ఎంచుకుని శ్రమించి వాటిని చేరుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.నరేష్ రెడ్డి సూచించారు. శనివారం బర్కత్ పుర లోని తెలంగాణ యువతి మండలి శ్రీమతి ఎ.శ్యామలదేవి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ బి.లావణ్య కుమారి అధ్యక్షతన 'నైపుణ్యాల సమన్వయం విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీయడానికి ఒక పరివర్తనాత్మక విధానం' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నప్పుడే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం విద్య, ఉపాధి రంగంలో నైపుణ్యాభివృద్ధి అనేది ఎంతో కీలకమైనదని, విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు శోధనా సామర్థ్యాలను పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్ అంతా యువతరానిదేనని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సంగీత, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ జి. దామోదర్, గీతారాణి, తెలంగాణ యువతి మండలి అధ్యక్షురాలు ఆర్. పద్మజ మల్లికార్జున్, కార్యదర్శి నివేదిత కుమార్, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి.వసుందర, ప్రిన్సిపల్ బి.లావణ్య కుమారి, లెక్చరర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టు చేస్తే చేసుకోండి: అంబటి



**భారతీయ వెలుగు విజయవాడ**
ఓ ముఖ్యమంత్రిని ఆయన తల్లిని అత్యంత ఘోరంగా దూషించి.. అరెస్టు చేస్తారా చేసుకోండి అని సవాల్ చేస్తున్నారు అంబటి రాంబాబు. వైసీపీ నాయకత్వం మనస్తత్వం ఇదే. ప్రభుత్వం గీత దాటదని.. తనపై దాడి చేయకుండా కాచుకుంటుందని ఆయన నమ్మకం. ఒక వేళ అరెస్టు చేస్తే మరింతగా రెచ్చిపోవచ్చని వ్యూహం.
గతంలో జగన్ మోహన్ రెడ్డి భార్య భారతి రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో ఒక టీడీపీ కార్యకర్తను అప్పట్లో ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టింది. సామాన్యుడికి ఒక చట్టం, మాజీ మంత్రికి మరో చట్టం ఉండని.. అంబటి రాంబాబుకు అలాంటి ట్రీట్ మెంట్ ఇవ్వాల్సిందేనని సామాన్య జనం డిమాండ్ చేస్తున్నారు. పదవిలో ఉన్నా లేకపోయినా, ఒక బాధ్యతాయుతమైన రాజకీయ నాయకుడు సాక్షాత్తూ ముఖ్యమంత్రి కుటుంబంపై, మరణించిన వారి తల్లిదండ్రులపై ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం చట్టరీత్యా నేరమే కాకుండా, సమాజంలో అలజడి సృష్టించే కుట్రగా భావించాల్సి ఉంటుంది.
తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ నెయ్యి వ్యవహారం వైసీపీని ఇరుకున పెట్టింది. ఈ అంశంపై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే అంబటి రాంబాబు వంటి నేతలు ఇలాంటి బూతుల అస్త్రాన్ని బయటకు తీసినట్లు స్పష్టమవుతోంది. టీడీపీ శ్రేణులను రెచ్చగొట్టి, వారు దాడులకు దిగితే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను సృష్టించి అసలు చర్చను నీరుగార్చవచ్చన్నది వైసీపీ ప్లాన్ . తమపై దాడులు జరిగినా పర్వాలేదు కానీ, చర్చ మాత్రం తమ తప్పుల మీద కాకుండా వ్యక్తిగత దూషణల మీద సాగాలన్నది వారి వ్యూహంగా కనిపిస్తోంది. రాజకీయాలను బూతులమయం చేస్తున్న నేతలకు చట్టపరంగా తగిన ట్రీట్ మెంట్ ఇవ్వకపోతే, భవిష్యత్తులో ఈ సంప్రదాయం మరింత బరితెగించే ప్రమాదం ఉంది. ఏపీ రాజకీయాల్లో ఒకప్పటి హుందాతనాన్ని కాపాడాలంటే, ఇలాంటి నేరపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

# ప్రవేట్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు



**జహీరాబాద్ టౌన్ జనవరి 31 ,**
మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జహీరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, పెద్దలను గౌరవించాలని, చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురైతే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన, వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియ జేశారు. విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ నిర్మూలన చట్టం, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. మీ చుట్టు బాల్య వివాహా బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్కూల్ ప్రిన్సిపాల్ కు నేరుగా ,1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ కన్నా ఇస్మాయిలప్ప మక్తబాయి చందుకుమార్ రీపోటర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూపై దుష్ప్రచారం - అప్పటి నుండే మొదలైన పతనం



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని కూటమి నేతలు,చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేశారని అనపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. శనివారం అనపర్తి పాత ఊరులో గల సత్తి పోతా రెడ్డి, తేతలి రామిరెడ్డి రామాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో జంతువుల కొవ్వు తో లడ్డూ ప్రసాదం తయారు చేసారని కూటమి నేతలు చేసిన అపచారానికి పరిహారంగా మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పాప ప్రక్షాళన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి, వైయస్ జగన్మోహన్ రెడ్డి పై బురదజల్లే ఉద్దేశంతోనే చంద్రబాబు నాయుడు అండ్ కో ఇటువంటి దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. వెంకటేశ్వర స్వామి లడ్డూ పై కూటమి నేతలు తప్పుడు ప్రచారం చేసిన నాటినుండి కూటమి ప్రభుత్వ పతనము కూడా మొదలైందని అన్నారు.కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కూటమి నేతలకు సద్బుద్ధి ప్రసాదించాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్,వైఎస్ఆర్సిపి అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్), ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి (పొలమూరు), వైస్ ఎంపీపీ కర్రి ఏసుదాసు, వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంపీటీసీ కొండేటి భీమేష్, నల్లమిల్లి నారాయణరెడ్డి,కోనాల శ్రీనివాసరెడ్డి(గుంటూరు శ్రీను) తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కోవా స్థావరాలపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడి...

**– ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ కొనసాగుతున్న విచారణ**



**భారతీయ వెలుగు: వికారాబాద్, బ్యూరో,జనవరి 31,**
ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కల్తీ ఆహార పదార్థాలను తయారు చేస్తూ, విక్రయిస్తున్న వారిపై పక్క సమాచారంతో వల పన్ని పట్టుకున్న సంఘటన తాండూర్ పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ కోవా తయారీ విక్రయం జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎండీ. అన్వర్ పాషా టాస్క్ పోర్స్ టీమ్ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 120 కిలోల కల్తీ కోవాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఈ అక్రమ వ్యాపారానికి పాల్పడుతున్న రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రకాష్ విష్ణు, హైదరాబాద్ చాంద్రాయణగుట్టకు చెందిన మొహమ్మద్ సల్మాన్ లు కలిసి కల్తీ కోవా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నామని, సీజ్ చేసిన కల్తీ కోవాతో పాటు నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం తాండూరు పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై తాండూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఆహార పదార్థాల కల్తీకి పాల్పడి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయం జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆమె ఈ సందర్భంగా ప్రజలకు కోరారు.

## చదువు ఒక్కటే ఉద్యోగానికి సరిపోదు

» యువత స్కిల్స్ పెంపొందించుకోవాలి
» జాబ్ మేళాలో శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థల చైర్మన్ పమ్మి సుధాకర్ రెడ్డి





**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 31:** చదువు ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని, నేటి పోటీ సమాజానికి అనుగుణంగా యువత స్కిల్స్ పెంపొందించుకోవాలని శ్రీ వేంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ పమ్మి సుధాకర్ రెడ్డి అన్నారు. నారాయణగూడ లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ కామర్స్ లో నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువత, విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. హెచ్ఆర్, మార్కెటింగ్, సేల్స్, బీపీఓ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలో వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. వంద మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభా పాఠవాలను చాటుకున్నారు. నిరుద్యోగం దేశాన్ని పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యలలో ఒకటని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. యువత ఉద్యోగాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా ప్రైవేట్ రంగ సంస్థల్లో రాణించే విధంగా స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇంటర్వ్యూల అంచనా ప్రక్రియల్లో పాల్గొని వాస్తవిక నియామక అనుభవాన్ని పొందారు. కళాశాల అందించే సమగ్ర విద్యా వాతావరణాన్ని, పరిశ్రమకు అనుగుణమైన శిక్షణను ప్రతిబింబిస్తూ అనేక మంది విద్యార్థులను తమ కలల ఉద్యోగాలకు మరింత చేరువ చేసింది. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, నిరుద్యగ యువత, తదితరులు పాల్గొన్నారు.

## 15న ఎన్టీఆర్ స్టేడియంలో మహాశివరాత్రి జాగరణ వేడుకలు



**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 31:** మహాశివ రాత్రి జప, అభిషేక జాగరణ వేడుకలను ఫిబ్రవరి15న ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వ హిస్తున్నట్లు శ్రీ చాముండేశ్వరి అనుగ్రహ పీఠాధిపతులు పరమ పూజ్య బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో భాగంగా ఈ సందర్భంగా జరిగే దివ్య సాలగ్రామాలకు, శివలింగాలకు అభిషేకం జపధ్యాన కార్యక్రమాల్లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని పూజలు చేస్తారని స్వామీజీ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం చాముండేశ్వరి అనుగ్రహ పీఠం నిర్వహిస్తున్న జప జాగారాలకి, అభిషేక మహోత్సవాలకు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో సంప్రదాయ దుస్తులతో పాల్గొనాలని కోరారు . దేశంలోని అన్ని రాష్ట్రాల గోసంతతిని, పూజ దర్శనార్థం ప్రత్యేకమైన పూజ, గోవులను తిలకించే అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వేలాది సాలగ్రామాలకు అఖండ నది తీర్థాలతో అభిషేకాలు నిర్వహించే అద్భుతమైన కార్యక్రమంగా అన్ని ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. భాగ్యనగర భక్తులు, ముఖ్యంగా యువత భక్తిశ్రద్ధలతో సనాతన ధర్మ పరిరక్షణకు మహాశివరాత్రి మహా జాగరణ వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మియాపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం..

» కారు డ్రైవర్ మృతి
» రోడ్డు దాటుతుండగా ప్రమాదం..





**భారతీయ వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**
రోడ్డు దాటుతుండగా అతివేగంగా వస్తున్న ట్రక్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది పోలీసులు , స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా మండలం సంగినేని పల్లి గ్రామానికి చెందిన పి . షేరమండ తండ్రి బారయ్య బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి మియాపూర్ ఎంఏ నగర్ లో భార్య పిల్లలతో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. పి. షేరమండ 41 కారు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు శనివారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల సమయంలో బి ఆర్ జి వైన్ షాపు నుండి ప్రాణం వైద్యశాల వైపు రోడ్డు దాటుతున్నాడు. అతివేగంగా వస్తున్న టీఎస్ 12 యూఏ 18 44 నంబర్ గల ట్రక్ రోడ్డు దాటుతున్న పి. షేరమండ ను ఢీ కొట్టింది. టక్ డ్రైవర్ లారీని వదిలేసి పరారయ్యారు. తీవ్ర గాయాలతో రక్తస్రావంతో నిండిపోయిన షేరమండ ను మైత్రి నగర్ లోని శ్రీకర ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు పిక్కిలి శేరమండ ను గాంధీ మార్చురీకి తరలించారు. లారీ ట్రక్ ను మియాపూర్ పోలీసులు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పేద ప్రజలకు చేయూత ఇస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



కూకట్పల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కి చెందిన షేగురి జితేష్ రాములు కి లక్ష రూపాయల చెక్కులు మంజూరైనవి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ శనివారం కూకట్పల్లి నియోజకవర్గం శ్రీ హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, నాగిరెడ్డి, శివకుమార్ గౌడ్, మస్తాన్ రెడ్డి, శ్రీనివాస్, మహేందర్ ,అస్లాం, కిట్టు, ప్రసన్న, థామస్, విజయలక్ష్మి ,రజిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీలో వైసీపీ బూతుల కుట్ర -- అలజడి ప్లాన్!



**భారతీయ వెలుగు ప్రతినిధి విజయవాడ**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అలజడికి వైసీపీ బూతుల కుట్రను అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్ మరణించిన వారి తల్లిదండ్రులపై కూడా మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ వంటి నేతలు చేస్తున్న అసభ్యకర వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతున్నాయి. రాజకీయంగా విమర్శలు చేయాల్సింది పోయి, ఏమాత్రం సంబంధం లేని కుటుంబ సభ్యులను, అది కూడా పరమపదించిన వారిని దూషించడంపై పౌర సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.
గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇదే తరహా బూతుల సంస్కృతి తో రాజకీయాలను భ్రష్టుపట్టించిన వీరు, అధికారం కోల్పోయిన తర్వాత కూడా అదే పంథాను కొనసాగించడం గమనార్హం. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో జరిగిన కల్తీ నెయ్యి వివాదం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ వ్యూహాత్మకంగా చంద్రబాబు కుటుంబాన్ని టార్గెట్ చేస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చంద్రబాబు కుటుంబంపై వ్యక్తిగత దాడులు చేస్తే, ఆగ్రహించిన టీడీపీ శ్రేణులు ప్రతిదాడికి దిగుతాయని, తద్వారా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యను సృష్టించి అసలు చర్చను పక్కదారి పట్టించవచ్చని వైసీపీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.
ఒకప్పుడు పార్లమెంటరీ భాషకు నిలయంగా ఉన్న అసెంబ్లీలో సైతం చంద్రబాబు భార్య గురించి అనుచిత వ్యాఖ్యలు చేసి, ఆయన్ను కంటతడి పెట్టించిన సందర్భాన్ని ఏపీ ప్రజలు ఇంకా మర్చిపోలేదు. ఇప్పుడు జోగి రమేష్ వంటి నేతలు జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా ఏమాత్రం పశ్చాత్తాపం లేకుండా మరింత రెచ్చిపోవడం యాదృచ్ఛికం కాదు. ఖచ్చితంగా కుట్రేనని అనుకోవాలి. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎదుటివారి కుటుంబ గౌరవంతో ఆడుకోవడం వైసీపీ మార్క్ పాలిటిక్స్ గా మారింది.
కేవలం రాజకీయాల కోసం చనిపోయిన వారిని కూడా వదలకుండా దూషిస్తున్న నేతలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఇలాంటి వారికి తగిన ట్రీట్ మెంట్ ఇవ్వకపోతే, భవిష్యత్తులో ఈ బూతుల సంస్కృతి మరింత పెరిగి, ఏపీ రాజకీయాల్లో సంప్రదాయం పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సిట్ విచారణకు కేసీఆర్ హాజరు కానున్నారు !



**భారతీయ వెలుగు హైదరాబాద్ ప్రతినిధి**
ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరు కావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. పార్టీ నేతలు, న్యాయవాదులతో సుదీర్ఘ చర్చలు తర్వాత రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదన్న ఉద్దేశంతో విచారణకు హాజరవడమే మంచిదని నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం మూడు గంటలకు విచారణ కాబట్టి ఉదయం ఆయన నందినగర్ నివాసానికి వచ్చే అవకాశం ఉంది.
సిట్ విచారణకు కేసీఆర్ హాజరయ్యే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ప్రభుత్వ తీరుకు, సిట్ దర్యాప్తుకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో ఆందోళనలు చేపట్టాలని శ్రేణులకు సూచించింది. నందినగర్ పరిసరాల్లో భారీగా కేడర్ మోహరించే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. విచారణ జరుగుతున్న సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందినగర్ వెళ్లే దారులన్నింటినీ పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకునే అవకాశం ఉంది.
ప్రభుత్వం కక్షపూరితంగానే తమ నేతను వేధిస్తోందని ..తెలంగాణ సాధించిన నేతకు అవమానం.. తెలంగాణ ఆత్మగౌరవానికి భంగం అని బీఆర్ఎస్ అంటోంది. ఆ కోణంలోనే నిరసనలు చేపట్టనున్నారు. సిట్ మాత్రం నోటీసుల ప్రకారం ప్రశ్నించనుంది. ఇదే తరహాలో ఇప్పటికే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులను ప్రశ్నించింది. వారి వాంగ్మూలాల ఆధారంగానే కేసీఆర్ ను ప్రశ్నించే అవకాశం ఉంది.

# ఓటర్ల మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయండి

### – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**భారతీయ వెలుగు: వికారాబాద్ బ్యూరో, జనవరి; 31,**
ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శనివారం ప్రత్యేక ఇంటెన్సివ్ పునః పరిశీలన (ఎస్ ఆర్ ఐ)లో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ, లక్ష్యం మేరకు మ్యాపింగ్ పూర్తి చేసే ప్రక్రియలో భాగంగా బూతు స్థాయి అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు విధివిధానాలను సూచించారు. ఫిబ్రవరి మాసంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. బూతు స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవనే విషయాన్ని తెలియజేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో బూతు స్థాయి అధికారులను ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.జిల్లాలో ఇప్పటికీ 61% శాతం మ్యాపింగ్ చేపట్టడం జరిగిందని, ఫిబ్రవరి నెలలో బూతు స్థాయి అధికారులు పట్టణ, గ్రామ స్థాయిలలో మెరుగ్గా పనిచేసినట్లయితే మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం అవుతుందని, దీనిపై తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాటులకు తావునీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో 6,7,8 ఫారాలకు సంబంధించిన పెండింగ్ లను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, తహసిల్దార్ లు లక్ష్మి నారాయణ, వెంకటేశ్వరి, విజయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనల విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత వెలికితీత... కరస్పాండెంట్ కమలాకర్ రావు







**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయనీ శ్రీ నాగార్జున విద్యాలయ హై స్కూల్ కరస్పాండెంట్ జె. కమలాకర్ రావు పేర్కొన్నారు. మాధవరం కాలనీలోని శ్రీ నాగార్జున విద్యలయ హై స్కూల్ లో శనివారం వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ కమలాకర్ రావు, ప్రిన్సిపాల్ అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమలాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని తెలియజేశారు. నర్సరీ నుండి మొదలుకొని పదోతరగతి వరకు విద్యార్థులు వివిధ రకాల వైజ్ఞానిక ప్రదర్శనలు పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకించి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## కూకట్పల్లి జోనల్ కమిషనర్ తో టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ బేటి...

### నియోజకవర్గ అభివృద్ధిపై బండి రమేష్ చర్చలు..

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను మూసాపేట్ లోని కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై రమేష్ ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. రూ 10 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి ఆమోదించింది. ఈ మేరకు పలు డివిజన్ల లో చేపట్టాల్సిన పనులను జనరల్ కమిషనర్ కు రమేష్ వివరించారు. జోనల్ కార్యాలయం నుంచి మూసాపేట చౌరస్తా వరకు రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా ఇల్లు స్థలాలు కోల్పోయే వారికి జిహెచ్ఎంసి నుంచి నష్టపరిహారాన్ని త్వరలోనే అందించనున్నట్టు వారు తెలిపారు. భరత్ నగర్ లో నిర్మించనున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఆంజనేయ నగర్ గోపాల్ నగర్ సిక్స్ ప్లేస్ పార్కుల్లో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## బాలాజీ నగర్‌లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు...

### – ప్రత్యేక పూజలు చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాల్గొని శ్రీ వాసవి మాత దివ్యదర్శనం చేసుకొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు.
అనంతరం దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదాశీర్వచనాలు ప్రసాదించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధుసూదన్, సంతోష్, రాజు,జగన్, సంజీవ్ కుమార్, సుబ్బయ్య తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మరో గ్రంథాలయ ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

●తెలుగు సాహితి వేత్త, కవి, డా, ఎర్ర హరికిషన్

జనవరి 31 భారతీయ వెలుగు న్యూస్ తుంగతుర్తి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మండల రిసోర్స్ కేంద్రం లో పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని, పుస్తకాలు బతుకు దెరువును ఇస్తాయని ప్రముఖ కవి, రచయిత డా. యర్ర హరికిషన్ అన్నారు. శనివారంనాడు జరిగిన ఒక సాహితీ సమావేశంలో ఫిబ్రవరి ఒకటో తారీకు హైదరాబాదు నుండి అమరావతి వరకు జరిగే మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర పోస్టర్ను ఆవిష్కరిస్తూ మాట్లాడారు.

మరో గ్రంథాలయ ఉద్యమ కమిటీ సభ్యులు, పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం గ్రంథాలయం వ్యవస్థాపకులు శీల అవిలేను




మాట్లాడుతూ.. నెత్తిన పుస్తకాల మూట పెట్టుకొని గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టి, దేశోద్ధారక గ్రంథమాల స్థాపించి సామాన్య ప్రజలలో పుస్తక పఠనం పట్ల గణనీయమైన కృషిచేసిన వట్టికోట ఆల్వార్ స్వామి స్ఫూర్తితో మరో గ్రంథాలయ ఉద్యమాన్ని రెండు రాష్ట్రాల్లో ముందుకు తీసుకెళు తున్నట్లు, విద్యార్థులు, యువత సెల్ఫోన్ వ్యసనం నుండి బయటపడి పుస్తక పఠనం చేసే విధంగా ప్రయత్నం చేసే భాగంలో ఫిబ్రవరి 1 నుండి హైదరాబాదు నుండి అమరావతి వరకు మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర కవులు, కళాకారులు రచయితలచే చేపడుతున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 2వ తారీఖు మనం వికాస్ వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ గారి అధ్యక్షతన ఎస్వి డిగ్రీ కాలేజీలో బస్సు యాత్రకు స్వాగతం పలుకుతూ సమావేశం ఏర్పాటు అవుతుందని, దానికి కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో........ తుంగతుర్తి సాహితీ వేదిక అధ్యక్షులు శ్రీ గుండగాని శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెపాక రవీందర్ కోశాధికారి శ్రీ తొట్ల సుధాకర్ శ్రీ రింగు కృష్ణ శ్రీ జీ. కమలాకర్ శ్రీ కాంత్ , శ్రీ రమేశ్ గారు, శ్రీ ప్రియ రంజన్ , శ్రీ సైదయ్య గారు, శ్రీ మాచర్ల అనిల్ కుమార్ , శ్రీ మల్లయ్య పలువురు కవులు కళాకారులు మరియు భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేలా ప్రతి క్రీడాకారులను ప్రత్యేకంగా పరిచయం చేసుకున్న ఎమ్మార్వో

●బయ్యారం తాసిల్దార్ నాగరాజు గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 31

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయి.
గెలుపోటములను సమానంగా స్వీకరించాలి.బయ్యారం తాసిల్దార్ నాగరాజు గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్.
సమ్మక్క- సారక్క జాతర సందర్భంగా జీకే. పేట యూత్ ఆధ్వర్యంలో గంధంపల్లి-



కొత్తపేట గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సందర్భంగా సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మండల ఎమ్మార్వో నాగరాజు ఉప సర్పంచ్ రావి వీరభద్రం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేలా ప్రతి జట్టుకు చెందిన క్రీడాకారులను ప్రత్యేకంగా పరిచయం చేసుకొని వారితో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. అనంతరం సర్పంచ్ , ఎమ్మార్వో మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపి, గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ఈ టోర్నమెంట్?లో పాల్గొంటున్న ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, క్రీడాకారులు, నిర్వాహకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# పీడిత శ్రామిక వర్గాల ఉద్యమ శిఖరం గద్దర్ జయంతి

●గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ జనవరి 31

మహబూబాబాద్ పట్టణ పరిధిలో అంబేద్కర్ సెంటర్లో సమ సమాజం కోసం తన జీవితాన్ని ధార పోసిన యుద్ధ నౌక గద్దర్ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్ గిరిజన సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక పీడిత శ్రామిక ఉద్యమ శిఖరం గద్దర్ 78 వ జయంతి స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రజా



సంఘాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో దోపిడీకి గురి అవుతున్న పీడిత శ్రామిక వర్గాల కోసం తన ఆట పాట గజ్జ గొంగళితో అనేక రాష్ట్రాలు తిరిగి రాజ్యాంగ లోని హక్కుల కోసం చట్టాల అమలు కోసం దోపిడీ లేని సమాజం కోసం వివక్షత లేని సమాజం కోసం అణగారిన వర్గాల పక్షాన వేలాదిమంది యువతను చైతన్య పరిచితన తన ప్రజా పోరాటాన్ని తుది శ్వాస వరకు ప్రజలలో తీసుకువెళ్లిన గొప్ప శ్రామిక విప్లవ స్ఫూర్తి దాత తనకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన వదిలేసి సమ సమాజ స్థాపన కోసం నవ సమాజ నిర్మాణం కోసం తన జీవితం త్యాగం చేసినాడు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భూధ్య నాయక్,
సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సామా పాపయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, చేపూరి గణేష్, ఇస్లాపురం ఉపసర్పంచ్ ఏనుగుల రాకేష్, లింగంపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంగిస్తే కఠిన చర్యలు

●వ్యక్తిగత దూషణలు, ఓటర్లను ప్రభావితం చేసిన చట్ట ప్రకారం తీవ్ర నేరం

●ప్రజా శాంతికి భంగం కలింగించేలా పోస్ట్ లు పెట్టిన వారిపై, గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు

●చొప్పదండి ఎస్సై ఎన్.నరేష్ రెడ్డి

చొప్పదండి(భారతీయ వెలుగు న్యూస్):
చొప్పదండి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మునిసిపాలిటీ ఎన్నికలకు సంబంధించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంది కావునా పౌరులు అందరూ ఎన్నికల మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అభ్యర్థన. డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం లేదా స్వీకరించడం లేదా ఓటర్లను ప్రభావితం చేయడానికి ఏవైనా ప్రేరేపణలు చేయడం ఎన్నికల చట్టాల ప్రకారం తీవ్రమైన నేరం మరియు వాటికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన




చర్యలు తీసుకోబడును.
ప్రజల శాంతిభద్రతలకు, ఎన్నికల నిర్వహణకు భంగం కలిగించే ఏ ప్రయత్నమైన చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించబడును. ఎవరైనా బెల్టుషాపులు నడిపిన, మాదక ద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. అభ్యర్థులు గాని, వారి అనుచరులు ఎవరైనా సోషల్ మీడియాలో లేదా వాట్సాప్ వంటి మాధ్యమాలలో వ్యక్తిగత దూషణలు చేసిన లేదా ప్రజా శాంతికి భంగం కలింగించేలా పోస్ట్ లు చేసిన అతనితో పాటు గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోబడును. ఆభ్యర్థులు ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు తీయటం మరియు ప్రచార వాహనాలు, స్పీకర్లు వినియోగించటం ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందకి వస్తుంది కావునా ముందస్తు అనుమతి తప్పనిసరి. అని ఎన్.నరేష్ రెడ్డి, ఎస్సై చొప్పదండి తెలిపారు.

# సారాయి బెల్లం సరిపడా చేస్తూ పట్టుబడిన వాహనాల వేలం పాట

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ జనవరి 31

మహబూబాబాద్ జిల్లా లో
సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసులలో పట్టుబడినటువంటి వాహనాలను వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి అంజన్ రావు మరియు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి కిరణ్ ఆదేశాల మేరకు తేది 04.02.2026 బుధవారం నాడు ఉదయం 11:00 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ మహబూబాబాద్ నందు బహిరంగ వేలం పాట డిపిఈవో మహబూబాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడును.

**ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారికి సూచనలు:**

ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారు అట్టి వాహన ధర లో 50% డిపాజిట్ చేయాలి.
ఇట్టి వాహనాల వివరాలు ఎక్సైజ్ స్టేషన్ మహబూబాబాద్ నందు కలవు, ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముందుగా వాహనాలను చూసుకుని వేలం పాటలో పాల్గొనగలరు.
వేలంపాటలో పాల్గొని వేలంలో వాహనం వచ్చిన తర్వాత అట్టి వాహనం తీసుకోని యెడల అతని యొక్క డిపాజిట్ (జప్తు )చేయడం జరుగుతుంది.
ఒకవేళ వేలంపాటలో పాల్గొని వాహనం రాకుంటే వారి డిపాజిట్ వారికి తిరిగి ఇవ్వబడును.
దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కూడా సమర్పించవలెను.
వేలంపాటకు దరఖాస్తులు 31.01.2026 నుండి 04.02.2026 ఉదయం 9:00 గంటల వరకు మాత్రమే తీసుకోబడతాయి.
వేలం పాటలో వాహనం తీసుకున్నవారు అదే రోజు మొత్తం అమౌంట్ మరియు జీఎస్టీ తో కలిపి చెల్లించాలి.జి చిరంజీవి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మహబూబాబాద్.

# గోదావరి హారతి నిర్వాహకులకు దిశా





నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భారతీయ వెలుగు న్యూస్ జనవరి 31
బ్యూరో చీఫ్ టెంపుల్టాన్ భద్రాచలం.


భద్రాచలం దివ్య క్షేత్రంలో ప్రతిఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతిలో భాగంగా మాఘ పౌర్ణమి (వ్యాస పౌర్ణమి) ఆదివారం ఫిబ్రవరి 1వ తేదీన దివ్య క్షేత్రం భద్రాద్రి గోదావరి స్నాన ఘట్టాల వద్ద నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమాన్ని జయప్రదం గా నిర్వహించడం కోసం జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ నిర్వాహకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మార్గ పౌర్ణమి ఆదివారం నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్వహించే విధానం గురించి నిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. భక్తుల ప్రశంసలు పొందే విధంగా గోదావరి హారతి నిర్వహించాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.
ఈ సమావేశంలో స్థానిక ఎమ్మార్వో, పంచాయతీ సర్పంచ్ పూనెం.కృష్ణ, గ్రామ పంచాయితీ ఈవో శ్రీనివాసరావు, దేవస్థానం వవ రవీందర్, పురోహితులు రామావఝుల రవికుమార్, పవన్ కుమార్ శర్మ, అశోక్ కుమార్ శర్మ, సరస్వతి శిశు మందిర్ ఉపాధ్యాయులు, భద్రాద్రి క్లాత్ ఁ రెడీమేడ్ అసోసియేషన్ సభ్యులు, భద్రాద్రి కా మహారాజ్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల వారు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శని త్రయోదశి ప్రత్యేక పూజలు

నిర్వహించిన ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

ఎల్కతుర్తి జనవరి 31 భారతీయ వెలుగు

ఎల్కతుర్తి మండలం
వల్లభాపురం గ్రామంలో ఉన్న శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శనివారం శనిత్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పంచామృత రుద్రాభిషేకం, అర్చనలు నిర్వహించగా, శ్రీ శనీశ్వర స్వామికి తైలాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ,ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు, దూప దీప నైవేద్య సంఘం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి



భావనఋషి, శ్రవణ్ రావ్, రవీందర్, మహిపాల్, విజయ, మమతతో పాటు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# ఉత్తమ ఎంఇవోఅవార్డు గ్రహిత కు క్లాస్మెంట్ లసన్మానం

భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 31

ఎల్లారెడ్డి పేట మండల విద్యాదికారిగా భాద్యతలు నిర్వర్తిస్తూ ఉత్తమ ఎంఇవో అవార్డు ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న క్లాస్ మెంట్ గాలిపెల్లి కృష్ణ హారి ని శనివారం తమక్లాస్ మెంట్లుశాలువాలు కప్పి ఘనంగాసన్మానించారు1982 – 83 విద్యా సంవత్సరానికి



చెందిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ తోటి క్లాస్మెంటు కృష్ణ హారి ఉత్తమ ఎంఈఓ గా అవార్డు ను అందుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు ఉద్యోగ రీత్యా సమర్థవంతంగా పనిచేస్తూ మరిన్ని అవార్డులు పొందాలని వారు కోరారు ఈసన్మానం కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డిఎల్లారెడ్డిపేట ఉపసర్పంచ్బందారపు బాల్రెడ్డి సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి రావుల లింగారెడ్డి శ్రీగాద అశోక్ బచ్చు ఆంజనేయులు,గుప్తా రాపల్లి దేవంతం ముదులాకర్ అమర్నాథ్ చల్ల నరసింహారెడ్డి లు పాల్గొని కృష్ణహారి ని ఘనంగా సన్మానించి అభినందించారు

# మహిళల ఆరోగ్య అంశంలో సుప్రీంకోర్టు వెలువరించిన కీలక తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ డా. కడియం కావ్య

- నెలసరి ఆరోగ్యం (మెనుస్ట్రువల్ హైజీన్)పై ఏడాది క్రితమే పార్లమెంట్ లో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం నెలసరి పరిశుభ్రత ప్రాథమిక హక్కే
- ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో సరైన, నాణ్యమైన, ప్రభావవంతమైన నెలసరి పారిశుధ్యాన్ని పాటించాలి
- అప్పుడే ఆడపిల్లల ఆరోగ్యానికి, మంచి చదువుకు కూడా దోహద పడుతుంది
- నెలసరి పరిశుభ్రతపై సుప్రీంకోర్టు సైతం కీలక తీర్పు
- పాఠశాలల్లోని విద్యార్థినులకు స్కూళ్లలో పర్యావరణ హితమైన శానిటరీ ప్యాడ్స్ ఉచితంగా అందించాలి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 31**
మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో సుప్రీంకోర్టు వెలువరించిన కీలక తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ, అత్యున్నత న్యాయస్థానానికి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కు, విద్యాహక్కులో భాగంగా.. నెలసరి సమయంలో ఆరోగ్యంగా ఉండడం (రుతుక్రమ ఆరోగ్యం) మహిళల ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే గత ఏడాది వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో నెలసరి ఆరోగ్య అంశంపై గళమెత్తారు. బాలికలు, మహిళలు ఎదుర్కొంటున్న నెలసరి సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావించి, తగిన విధానాలు తీసుకురావాలని అప్పుడే కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డా.కడియం కావ్య కోరారు. ఇదే అంశంపై అత్యున్నత న్యాయస్థానం సైతం కీలక తీర్పునిచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం నెలసరి పరిశుభ్రత ప్రాథమిక హక్కు అని స్పష్టం చేసింది. ఈ క్రమంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, పాఠశాలలకు పలు ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలల్లో విద్యార్థినులకు ఉచిత శానిటరీ ప్యాడ్స్ అందించాలని, కనీస పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని సుప్రీంకోర్టు.. తాజాగా తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా లక్షలాది బాలికలు సరైన పారిశుధ్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పేద కుటుంబాలకు చెందిన బాలికలు నెలసరి సమయంలో విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. నెలసరి పరిశుభ్రత కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే కాదని, అది మానవ హక్కులు, విద్య, లింగ సమానత్వంతో ముడిపడి ఉన్న అంశమని ఎంపీ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్--21 ప్రకారం మహిళలకు ఆరోగ్యంగా జీవించే హక్కు ఉందని, అందులో భాగంగానే నెలసరి పరిశుభ్రతను కూడా ప్రాథమిక హక్కుగా పరిగణించాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణించి, దేశవ్యాప్తంగా సమగ్ర విధానాన్ని అమలు చేయాలని ఎంపీ కోరారు. మహిళా ఉద్యోగులకు ఆఫీసుల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు నాణ్యమైన, పర్యావరణ హితమైన శానిటరీ ప్యాడ్స్‌ను ఉచితంగా అందించాలన్నారు. అలాగే ప్రతి విద్యా సంస్థలో ఆఫీసుల్లో శుభ్రమైన టాయిలెట్స్, నీటి సౌకర్యం, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అప్పుడు మాత్రమే బాలికలు నెలసరి సమయంలో భయం లేకుండా పాఠశాలలకు హాజరవుతూ, చదువులో రాణించడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. నెలసరి పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. గత పార్లమెంట్ సమావేశాల్లో మహిళల సౌకర్యాలపై లోక్‌సభలో ప్రైవేట్ బిల్లులు ప్రవేశపెట్టిన వరంగల్ ఎంపీ కడియం కావ్య మహిళల రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్ సభలో కీలక ప్రైవేట్ బిల్లులను ప్రవేశపెట్టారు. మూడు దశాబ్దాల తర్వాత తెలంగాణ నుంచి ఒక మహిళా ఎంపీ ఇలాంటి ప్రత్యేక బిల్లులను ప్రవేశపెట్టలేదు, ఇదే మొదటిసారి. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు అవసరమైన సౌకర్యాలు, అందుబాటు గదులు, శుభ్రమైన రెస్ట్రూములు, తగిన ఆరోగ్య వసతులు, కల్పించేందుకు చట్టపరమైన నిబంధనలు తప్పనిసరి చేయాలని పార్లమెంట్ బిల్లులో డా. కావ్య ప్రతిపాదించారు. మహిళల ఆరోగ్యం, ఉద్యోగ ఉత్పాదకత, భద్రత దృష్ట్యా ఈ చర్య అత్యంత కీలకమని ఎంపీ స్పష్టం చేశారు. అలాగే నెలసరి సమయంలో మహిళలకు పెయిడ్ లీవ్, విద్యార్థినులకు సెలవు ఇవ్వాలని కూడా ఆ బిల్లులో ఎంపీ డా. కడియం కావ్య ప్రతిపాదించారు.
మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో సుప్రీంకోర్టు వెలువరించిన కీలక తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, అత్యున్నత న్యాయస్థానానికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్టేషన్ఘన్పూర్ లో 100% కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి

» పేద ప్రజలకు 100,% భరోసా కనిపిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 31**
100% స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ నాయకులు, ఆశవహులు, ఇంచార్జ్ లతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద ప్రజలకు భరోసా, భద్రత కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. అపార రాజకీయ అనుభవం కలిగిన కడియం శ్రీహరి దిశ నిర్దేశంలో 100% గెలుస్తుందనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాధారణ కలిగి ఉండి గెలవగలిగే వారికే అవకాశం వస్తుందని వెల్లడించారు. నేను కూడా ప్రత్యేకంగా సర్వే చేయిస్తున్నానని సర్వే నివేదిక వచ్చిన వెంటనే అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఎవరూ ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని 100% గెలుపు గుర్రాలకే పార్టీ బి ఫామ్ దక్కుతుందని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని 200శాతం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. పిసిసి ఆదేశాల మేరకు, స్క్రినింగ్ కమిటీ ఆమోదం మేరకే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని సూచించారు. వార్డుల వారీగా కమిటీలు, ఇంచార్జ్ లను నియామకం చేపట్టినట్లు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు, వార్డు ఇంచార్జ్ లు, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ పథకంతో ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/బిక్కవోలు):**
పెన్షన్ పథకం వృద్ధులు, వికలాంగులు,నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి సీపీఐ రామకృష్ణారెడ్డి అన్నారు.శనివారం అనపర్తి మండలం రామవరం లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఎమ్మెల్యే నల్లమిల్లి పంపిణీ చేశారు.కాగా బిక్కవోలు మండలం తొస్సిపూడి, కొంకుదురు, రంగంపేట మండలం వడిశలేరు లో నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లు లబ్ధిదారులకు యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి, అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), సర్పంచ్ గిరడా గంగాభవాని, మాజీ సర్పంచ్ తేనెల శ్రీను, ద్వారంపూడి చిన రామ్మూర్తిరెడ్డి, మేడపాటి సత్యనారాయణ రెడ్డి (అన్నవరం),నల్లమిల్లి సుబ్బారెడ్డి,చింతా సురేష్ రెడ్డి,గొలుగూరి గోవిందరెడ్డి, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# అనపర్తి పోలీస్ స్టేషన్ సందర్శించిన డిఎస్పి విద్య



## - పలు సూచనలు చేసిన డిఎస్పీ

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**

నియోజకవర్గ కేంద్రం "అనపర్తి" పోలీస్ స్టేషన్ ఈస్ట్ జోన్ డిఎస్పి బి విద్య సందర్శించారు. శనివారం డి.ఎస్.పి విద్య అనపర్తి పోలీస్ స్టేషన్ సందర్శించి పలు విభాగాలు తనిఖీ చేశారు. అనపర్తి మండల పరిధిలో పెట్టించిన 250 సీసీ కెమెరాలు, సోలార్, డ్రోన్ కెమెరాలు,ముఖ్య జంక్షన్ ల్లో పెట్టిన కెమెరాలు వివరాలు డి.ఎస్.పి విద్య తెలుసుకున్నారు. జాతర,తీర్థ సమయాల్లో అవసరమైనప్పుడు డ్రోన్, సోలార్ కెమెరాలు ఉపయోగించడం వంటి అన్ని వివరాలు ఎస్ ఐ శ్రీను నాయక్ ను ఆమె అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అన్ని ముఖ్య ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్, ఇతర నేరాలు జరగకుండా స్టేషన్ లోనే చూసే విధంగా ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్, మానిటర్ డిఎస్పి విద్య పరిశీలించారు.

# చదువు ఒక్కటే ఉద్యోగానికి సరిపోదుద -యువత స్కిల్స్ పెంపొందించుకోవాలి

- జాబ్ మేళాలో శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థల చైర్మన్ పమ్మి సుధాకర్ రెడ్డి




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 31**
చదువు ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని, నేటి పోటీ సమాజానికి అనుగుణంగా యువత స్కిల్స్ పెంపొందించుకోవాలని శ్రీ వేంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ పమ్మి సుధాకర్ రెడ్డి అన్నారు. నారాయణగూడ లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ కామర్స్ లో నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువత, విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. హెచ్ఆర్, మార్కెటింగ్, సేల్స్, బీపీఓ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలో వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. వంద మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభా పాటవాలను చాటుకున్నారు. నిరుద్యోగం దేశాన్ని పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యలలో ఒకటని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. యువత ఉద్యోగాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా ప్రైవేట్ రంగ సంస్థల్లో రాణించే విధంగా స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇంటర్వ్యూల అంచనా ప్రక్రియల్లో పాల్గొని వాస్తవిక నియామక అనుభవాన్ని పొందారు. కళాశాల అందించే సమగ్ర విద్యా వాతావరణాన్ని, పరిశ్రమకు అనుగుణమైన శిక్షణను ప్రతిబింబిస్తూ అనేక మంది విద్యార్థులను తమ కలల ఉద్యోగాలకు మరింత చేరువ చేసింది. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, నిరుద్యగ యువత, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనలో విద్యార్థులు ముందుండాలి

- ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి. నరేష్ రెడ్డి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 31**
విద్యార్థులు సరైన లక్ష్యాల్ని ఎంచుకుని శ్రమించి వాటిని చేరుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.నరేష్ రెడ్డి సూచించారు. శనివారం బర్కత్ పుర లోని తెలంగాణ యువతి మండలి శ్రీమతి ఎ.శ్యామలదేవి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ బి.లావణ్య కుమారి అధ్యక్షతన 'నైపుణ్యాల సమన్వయం విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీయడానికి ఒక పరివర్తనాత్మక విధానం' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నప్పుడే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యా, ఉపాధి రంగంలో నైపుణ్యాభివృద్ధి అనేది ఎంతో కీలకమైనదని, విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు శోధనా సామర్థ్యాలను పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్ అంతా యువతరానిదేనని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సంగీత, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ జి. దామోదర్, గీతారాణి, తెలంగాణ యువతి మండలి అధ్యక్షురాలు ఆర్. పద్మజ మల్లికార్జున్, కార్యదర్శి నివేదిత కుమార్, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి.వసుందర, ప్రిన్సిపల్ బి.లావణ్య కుమారి, లెక్చరర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కై సమ్మక్క సారమ్మలకు మొక్కులు

## - బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్

**భారతీయ వెలుగు, హైదరాబాద్, జనవరి 31:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకై వనదేవతులైనటువంటి సమ్మక్క సారమ్మలకు మొక్కులు చెల్లించుకున్నామని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం మేడారం సమ్మక్క సారమ్మ లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ. గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి సమ్మక్క సారమ్మల చల్లని దీవెనలతో బహుజనులకు రాజ్యాధికారం రావాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన ముఖ్య లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆ దిశగా బహుజనలకు శక్తిని ప్రసాదించాలని అమ్మవార్లను పూజించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లు యెలి కట్టె విజయ్ కుమార్ గౌడ్, ఎస్ దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరు శేఖర్ గంగపుత్ర , సింగం నాగేష్ గౌడ్, బాలగొని వెంకటేష్ గౌడ్, పోతగని ఐలేన్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# భూమిపై అభియోగాలు మోపడం సరైనది కాదు!

- తాజా మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్



**భారతీయ వెలుగు హుజూరాబాద్, జనవరి 31**
296/డి సర్వే నంబర్లో ఉన్న రెండు గుంటల భూమి పూర్తిగా తన సొంతమని, భూమిపై కొందరు చేస్తున్న అభియోగాలు, ఆరోపణలు అవాస్తమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రామన్నపల్లి తాజా మాజీ కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాజా మాజీ కౌన్సిలర్ రవీందర్ మాట్లాడుతూ.. రాజకీయ ఉద్దేశాలతో తనపై బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఈ సందర్భంగా ఆరోపించారు.తన భూమి హక్కులపై ఎలాంటి సందేహం లేదని, సంబంధిత రికార్డులు తన వద్ద స్పష్టంగా ఉన్నాయని తెలిపారు. తమ వైపు ఏవైనా హక్కులు ఉన్నాయని ఆరోపణలు చేస్తున్నవారు, తమ వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, సర్వే రికార్డులు తీసుకొచ్చి చూపించాలని సవాల్ విసిరారు. లేని యెడల తప్పుడు ఆరోపణలు చేస్తూ.. తన ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నం చేసిన వారిపై చట్టపరంగా ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. భూ వివాదాన్ని రాజకీయ రంగు పులుముతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని రవీందర్ కోరారు.
6

భారతీయ వెలుగు
ఆదివారం ఫిబ్రవరి 1, 2026

# రామాయపల్లి గ్రామం లో పార్థం పోచమ్మ ఆరోగ్యంతో చనిపోయిన కుటుంబ సభ్యులకు 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేసిన

## – సర్పంచ్ పావని మహేందర్

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 31**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం రామాయపల్లి గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పార్థం పోచమ్మ శనివారం ఉదయం మరణించడంతో రామాయపల్లి సర్పంచ్ పావని మహేందర్ ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా పార్థం పోచమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిన్న ఆసుపత్రుల లో చికిత్సలు చేయించుకున్న కూడా చివరికి ఆమె శనివారం ఉదయం మరణించడం జరిగిందని నిరుపేద కుటుంబమైన ఆమె కుటుంబ సభ్యులకు తనకు తోచే విధంగా 5000 రూపాయలను ఆర్థిక సాయం






చేయడం జరిగిందని ఆమె మరణంతో బుడగ జంగాల కాలనీలో విషాదఛాయలుఅల్ముకున్నాయి ఆమె నిత్యం అందరితో కలిసి మెలిసి ఉంటూ ఆప్యాయతకంగా మాట్లాడు తూ ఉండే ఆమెకు భగవంతుడు తన ప్రక్రియలో భాగంగా మానవుని జన్మ పుట్టించడం భగవంతుని బాధ్యతని మరల పుట్టించిన మానవ జన్మను మళ్లీ తీసుకువెళ్లడం కూడా భగవంతుని లీలలేనని మానవుడు పుట్టేటప్పుడు ఏమి తీసుకు రాలేదని చనిపోయిన తర్వాత ఏమి వెంట తీసుకు వెల్లబోరని అందరికీ తెలిసే నిత్య సత్యమేనని జీవితకాలం ఉండనాలు మానవులు పగ పంటలు ఆస్తులు అంతస్తులు మావే అనే గర్వంతో మానవజీవి బ్రతుకుతున్న సమాజంలో మానవులు ఆలోచించి మానవతా దుఃఖంతో ఎంతో కొంత సహాయ మానవులకు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా తమకు తోచే విధంగా ప్రేమ ఆపాతలతో మాట్లాడి మానవ సమాజంలో మానవునికి విలువ ఉన్నది అనే స్వభావంతో అందరం కలిసి మెలిసి ఉండి బ్రతికిన రోజుల్లో భగవంతుని తలుచుకుంటూ సుఖ సంతోషాలతో ఉండాలని మరణించిన పార్థం పోచమ్మ ఆత్మకు శాంతి చేకూరాలనివారు తెలియజేశారు

# చంద్రబాబు జపం చేయందే పూట గడవని బిఆర్ఎస్ నేతలు – వంచ శ్రీనివాస్ రెడ్డి

**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 31**

తెలంగాణ ఏర్పడి 11 సంవత్సరాలు దాటిన, రాజకీయ ఇబ్బంది ఎదురైన ప్రతిసారి చంద్రబాబు నాయుడుని బూచిగా చూపించి, జపం చేస్తూ పూట గడుపుకుంటున్న బిఆర్ఎస్ నేతలు ఎంతకాలం సెంటిమెంటుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తారని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. సాగునీటి ప్రాజెక్టులు, గురుదక్షిణ కింద చంద్రబాబు నాయుడుకు రేవంత్ రెడ్డి అప్పనంగా ధారబోస్తున్నాడని, తెలంగాణ నదీ జలాలను చంద్రబాబు నాయుడు దోచుకెళ్తున్నాడని బిఆర్ఎస్ నేతలు ఆరోపించడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ నేతలకు చంద్రబాబు నాయుడుని బూఛీగా




చూపించడం కొత్త కాదని, తెలంగాణ సెంటిమెంట్ కనుమరుగైతే బిఆర్ఎస్ నేతలకు పుట్టగతులు ఉండవని రాజకీయ వ్యూహంలో భాగంగా చంద్రబాబు నాయుడుని ముడి సరుకుగా వాడుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటైందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అగ్గిపుల్ల దొరకలేదని బ్రతికి బయటపడ్డ హరీష్ రావు కూడా చంద్రబాబు నాయుడుని విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుందన్నారు. రెండుసార్లు తెలంగాణ కోసం లేఖలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఏ విధంగా తెలంగాణకు అన్యాయం చేసిండో హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. నోటికి వచ్చింది తడవుగా మాట్లాడితే తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.

పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు పెండింగ్ ప్రాజెక్టుల గురించి మాట్లాడకుండా, వాటిని పూర్తి చేయకుండా, కమిషన్ల కోసం కొత్త ప్రాజెక్టులను తెరపైకి తెచ్చి ఎకరా పారించకుండా రైతులను మోసం చేసింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాదా అనీ ,సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదని గ్రహించాలనీ ,రాష్ట్రాన్ని దోచుకొనీ ,ఎన్నో అరాచకాలు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇప్పుడు డైవర్షన్ రాజకీయాల కోసం నీతులు చెబుతున్నారని వంచ శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగించి ప్రజలకు తీరని నష్టం చేసిన బిఆర్ఎస్ నేతలు ప్రజలకు హరికథలు చెప్పడం కాదు, నిజాలు చెప్పాలి. అబద్దాలతో సెంటిమెంట్ రగిలించి తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తే తెలంగాణలో ఉనికి లేకుండా బి ఆర్ ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయ మన్నారు. చంద్రబాబు నాయుడుని విమర్శించి మీ ఉనికిని కోల్పోతున్నారని, మీ విష ప్రచారం తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఎదగకుండా ప్రాంతీయ విభేదాలు, కుట్రలు చేస్తే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీకి శంకరగిరి మాన్యాలు తప్పవు

# 39వ డివిజన్‌లో రోజురోజుకీ మారుతున్న రాజకీయ సమీకరణలు

## – కాంగ్రెస్ డివిజన్ అభ్యర్థిగా తిప్పారపు మానస శరత్

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 31:**

రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో రోజురోజుకీ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా వెలువడిన విశ్వసనీయ సమాచారం ప్రకారం, రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 39వ డివిజన్‌లో తిప్పారపు శ్రీనివాస్ కోడలు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిప్పారపు మానస శరత్ కు పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తున్నట్లు డివిజన్‌లో కీలక నేత ఆకుల అరుణ్ స్పష్టంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆకుల అరుణ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయాలకు



అనుగుణంగా, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మార్గదర్శకత్వంలో 39వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. తిప్పారపు శ్రీనివాస్ నాయకత్వంలో డివిజన్ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. అలాగే 39వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా ఐక్యతతో తిప్పారపు మానస శరత్ వెంటే నిలబడి, ఇంటింటికీ వెళ్లి పార్టీ విధానాలను ప్రజలకు వివరించడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. డివిజన్‌లోని ప్రజల మధ్య కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసం కారణంగా ఈసారి 39వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, 39వ డివిజన్ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుండగా, తిప్పారపు మానస శరత్ కు అభ్యర్థిత్వం మరింత బలపడుతూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుందనే

# పుట్టినఆడపిల్లకు అండగా ఉంటూ ఆర్టిక సహాయాన్ని అందజేస్తా

## – శివంపేట మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి జనవరి 31**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గశివంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల లో ప్రముఖ సంఘసేవకులు గౌరవ తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఎన్నికల హామీలో భాగంగా గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు తన స్వంత నిధులనుండి పదిహేను వేల రూపాయలు అందిస్తానని తెలియచేసినందున శనివారం నాడు గ్రామానికి చెందిన కర్రే బేబిషాలిని భర్త నవీన్ లకు పుట్టిన ఆడబిడ్డకు శివంపేట మండల కేంద్రంలోని గ్రామస్థుల సమక్షములో అందచేయడం అందజేయడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ తన తల్లిదండ్రులు



అయినటువంటి పబ్బ స్వరూప పబ్బ రమేష్ గుప్తా ఆశీర్వాదసూచన నేను గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు పదిహేను వేల ఇండియాన్ బ్యాంక్ బాశీడ్ శనివారం నాడు అందించడం చాల సంతోషంగా ఉంది రూపాయలు ఆ అడా పిల్లకు చదువుల నిమిత్తం గాని, పెళ్ళికి గాని భరోసాగా ఉంటదని తెలియజేయడం జరిగిందనిఅలాగే ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని చెప్పడం జరిగింది కదా కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేష్, ఉప్ప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ నవీన్ , గ్రామా అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు కొవ్వురి యాదగిరి రెడ్డిపల్లి అశోక్ పెద్దగోని శ్రీనివాస్,పెద్దకోలా విక్రమ్, మాజీ పాలకవర్గం సభ్యులు పోచగౌడ్, కొండల్, సింహం , రామాగౌడ్, వెంకటేష్ వరగంటి రమేష్ పైనం యాదగిరి, అశోక్, గొండ స్వామి, నాగరాజు, జంగం నగేష్ , జంగం సురేష్ , పెద్ద కోల్ల ప్రవీణ్ , పోచయ్య ,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన మొట్టల అనూష మహేష్

## – పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చల్మెడ

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణానికి చెందిన హోమ్ టౌన్ రెస్టారెంట్స్ అధినేత మొట్టల మహేష్,తన భార్య



న్యాయవాది మొట్టల అనూష శనివారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున పదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు మొట్టల అనూష మహేష్ తెలిపారు.

# గెలుపుదిశగా ఉల్లంగుల

## – 10వ డివిజన్ లో సర్వే రిపోర్ట్
## – కాంగ్రెస్ బి ఫామ్ ఇస్తే గెలిచే అవకాశాలు

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 31:**



సౌమ్యుడు.. అందరిని ఆప్యాయంగా పలకరించే ఉల్లంగుల రమేష్ కు రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ నుండి కాంగ్రెస్ బి ఫామ్ ఇస్తే గెలిచే అవకాశాలు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇటీవల చేపట్టిన సర్వేలో ప్రజలు పూర్తిగా మద్దతు తెలిపారు. డివిజన్ లో ఎవరికి ఏ సమస్య ఉన్నా.. రమేష్ ముందుండి తీర్చాడు. సౌమ్యుడిగా, ఎమ్మెల్యే ఆశీస్సులు ఉన్న రమేష్ కు టికెట్ ఇస్తే ప్రజలు గెలిపిస్తారని చేసింది. ఇప్పటికే ప్రచారంలో ముందున్న రమేష్ ను చూసి ప్రత్యర్థులు ఎలా అనే ఆలోచనలో పడ్డట్టు తెలిసింది. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ.. అందరికి పరిచయస్థుడిగా ఉన్న రమేష్ గెలుపు పద్యమానికి అంటున్నారు. ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని రమేష్ తెలిపారు.

# కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్ జన్మదిన వేడుకలు



**భారతీయ వెలుగు కరీంనగర్ జనవరి 31**

కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డం సుధాకర్ జన్మదిన వేడుకలను టీఎన్జీవోల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏవో గడ్డం సుధాకర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా ఉద్యోగులందరికీ సమర్థవంతంగా సేవలందిస్తూ పరిపాలనలో ప్రత్యేక గుర్తింపు పొందారని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా టీఎన్జీవోలు ముద్రించిన డైరీలను రెవెన్యూ ఉద్యోగులకు అందజేశారు. కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘ్యం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, విజయ్ మాధవి, రాజేష్ భరద్వాజ్, కమలాకర్, హస్గర్, శ్రీనివాస్ రెడ్డి, రాజమల్లయ్య, పత్యం శ్రీనివాస్, జగన్ గౌడ్, తిరుమల్ రావు, రాజేశ్వరరావు, మల్కా రాజు, బషీరు, లచ్చన్న, శంకర్ నారాయణ, సాయి బాలాజీ, కిషన్‌లతో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

# సొంత గూటికి చింతల సతీష్



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 31:**

బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాంట్రాక్టర్ చింతల సతీష్ బిఆర్ఎస్ పార్టీని వీడి తన సొంత పార్టీ ఐన కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మల్లికార్జున నగర్ తొలి కౌన్సిలర్ కవ్వంపల్లి కనకలక్ష్మి దేవేందర్ కూడా ఈరోజు బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నెలకంటి రామ్ ని కార్పొరేటర్ గా గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు, మాజీ కార్పొరేటర్ బొమ్మక రాజేష్ శైలజ, 38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి నెలకంటి రామ్, సింహాచలం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కనకలక్ష్మి, వాణి, అఖిల్, రాహుల్ శ్రీనివాస్, నీలం అమర్నాథ్, తలారి వెంకటేష్, దాసరి వెంకట్, తూడిచెర్ల సతీష్, బొమ్మకు రాము, కోడం కిరణ్, తలారి కిరణ్, దార రాకేష్, గుల్లయోగి తదితరులు పాల్గొన్నారు.

# కోఠి బ్యాంక్ స్టీట్ర్‌లో కాల్పుల కలకలం ఎటిఎం వద్ద ఆరు లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు

కోఠి బ్యాంక్ స్టీట్ర్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం 7 గంటలకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిని దుండగులు వెంబడించి.. కాల్పులు జరిపారు. రూ. 6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి తూటా గాయమైంది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. ఘటనాస్థలిలో సీసీటీవీ ఫుటేజీని సుల్తాన్ బజార్ పోలీసులు పరిశీలిస్తున్నారు. బైకుపై వచ్చిన ఇద్దరు దుండుగులు కాల్పులు జరిపి డబ్బు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు. ఘటనాస్థలిని డీసీసీ శిల్పవల్లి పరిశీలించారు. క్లూస్ టీమ్స్ ఇప్పటికే ప్రాథమిక వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7 గంటల మధ్య ఘటన జరిగినట్లు మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అలర్ట్ అయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు గాలిస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇలా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరని అన్నారు.

# కౌశిక్ రెడ్డి చిల్లర వేషాలు మానుకో..ప్రణవ్..

భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 31

- సోషల్ మీడియాలో హైప్ కోసం ఎంతకైనా తెగిస్తావా?
- చస్తా అని భార్యాబిడ్డలతో ఏడిస్తే ఓటేసిన పాపానికి హుజురాబాద్ ప్రజలకు ఇంత నరకం చూపెట్టాలా?
- బాధ్యత గల పదవిలో ఉండి వీణవంక ను తగలబెడుతావా? ఈ ఘటనపై కేటీఆర్,హరీష్ రావు సమాధానం చెప్పాలి
- నీ వల్ల హుజురాబాద్ పరువు మొత్తం పోతుంది.
- వ్యక్తిగత ఇమేజ్ కోసం కాంగ్రెస్ పార్టీపై నిందలు మోపితే చూస్తూ ఊరుకోం..
- ఆటలు సాగడానికి ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదు కాంగ్రెస్ ప్రభుత్వం.
- గడిచిన రెండేళ్లలో కాంట్రవర్సి తప్ప,హుజురాబాద్ కు చేసింది ఏం లేదు?
- బేషరతుగా మైనారిటీ సోదరులకు అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలని డిమాండ్.
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం.
- ఆశీర్వదించండి,అభివృద్ధి చేసి చూపిస్తాం.

వ్యక్తిగత ఇమేజ్ కోసం,అత్యుత్సాహంతో తప్పు చేయడం ఆపై క్షమాపణ కోరడం కౌశిక్ రెడ్డికి అలవాటు అయ్యిందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజూరాబాద్ కాంగ్రెస్



పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక అబద్ధపు ప్రచారాన్ని విడుదల చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను ఇబ్బందిపెడుతున్నారని కట్టు కథలు అల్లుతున్నాడని ముఖ్యమంత్రి,మంత్రులపై,కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.కోర్టు ఆదేశాలు అమలులో ఉండగా కావాలని కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇచ్చి ర్యాలీగా బయలుదేరాడనీ,కౌశిక్ రెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తే చట్టం తన పని తను చేసుకుంటుందని,దీంట్లో ఎవరికి మద్దతు పలకలేదని,అంతగా దర్శనానికి వెళ్ళాలి అనుకుంటే పక్కనే ఉన్న సారలమ్మ దర్శనం చేసుకోవాలి,లేదంటే సమ్మక్క సారలమ్మ వచ్చిన తేదీ నిన్న శుక్రవారం దర్శనం చేసుకోవాలి కానీ కోట్లాది మంది కొలిచే జాతరలో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం ఏంటని,జాతరలో కూడా తన రాజకీయ దురుద్దేశాన్ని చూపెట్టాడని మండిపడ్డారు.ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తామంటే కుదరదని ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని కాంగ్రెస్ ప్రభుత్వం అనీ కౌశిక్ రెడ్డి ఇది గుర్తు పెట్టుకోవాలని,గడిచిన రెండేళ్లలో కాంట్రవర్సిలు తప్ప హుజురాబాద్ నియోజకవర్గానికి చేసింది ఏం లేదని అన్నారు.బేషరతుగా మైనారిటీ సోదరులకు అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### హరీష్ రావు,కేటీఆర్ కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి..

బాధ్యత గల పదవిలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సింది పోయి ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే జాతరలో తన పెత్తనం నడవకపోతే వీణవంక మండలాన్ని తగలబెడుతాం అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడడం పట్ల కేటీఆర్,హరీష్ రావు సమాధానం చెప్పాలని ఇలాంటి ఎమ్మెల్యేను పక్కన పెట్టుకొని మీరు మీ నియోజకవర్గంలో కూడా ఇలాంటి రాజకీయ దూషణలు చేస్తున్నారా అని ప్రశ్నించారు ప్రణవ్.ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

### పోలీసులపై ఆ భాష ఏంది కౌశిక్ సిపి గురించి మాట్లాడే మాటలేనా అవి

ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ వ్యవస్థను బట్టుకొని కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు ప్రణవ్.కరీంనగర్ కమీషనర్,ఎసిపి గా ఉన్న అధికారిని పట్టుకొని మత విదేశాలు రెచ్చగొట్టేలాగా వ్యాఖ్యలు చేయడం,విధులకు భంగం కలిగించడం సిగ్గుచేటని,ఉద్దేశ్య పూర్వకంగా వ్యాఖ్యలు చేసి తప్పించుకుంటున్నాడని ఇలాంటివి కౌశిక్ రెడ్డికి కొత్తవి కావని గతంలో గవర్నర్,మహిళల పట్ల,అధికారుల పట్ల,కులం పేరుతో,మతం పేరుతో దూషించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసుల తీరు చూస్తే ఒక్కటైన ప్రజా ఉద్యమం కోసం ప్రజల అవసరాల కోసం కొట్లాడలేదని ఎంతసేపు తన స్వంత లాభం కోసం చూసుకుంటున్నాడని మండిపడ్డారు..

### హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పీఠాలు కాంగ్రెస్ వే..

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.అభివృద్ధి,సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని,పట్టణాల అభివృద్ధి కొరకు 30కోట్లు (జమ్మికుంట15,హుజూరాబాద్15) మంజూరు చేశామని,దాంతో పాటు పదేళ్లుగా జరగని పనులను ఒక్కొక్కటిగా చేస్తూ వస్తున్నామని, ఈ నెల 11 జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని తద్వారా మున్సిపాలిటీలకు మరింత అభివృద్ధికి దోహదం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.అలాగే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేదలకు అందజేసే సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసి లు అందజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేద పేషెంట్ కు ఆర్థిక భరోసా



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 31:**
రామగుండం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పల్లికొండ రాజేష్ ఆధ్వర్యంలో భరోసా స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన చిలుముల శ్రీకాంత్ గత కొంతకాలంగా కాలేయం వ్యాధితో బాధపడుతున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య ఖర్చుల సహాయ నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం పలువురు పుర ప్రముఖుల మధ్య గర్జన చేతుల మీదుగా అందజేయడం జరిగినది. అనంతరం పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకాంత్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని భరోసా స్వచ్ఛంద సంస్థ వారికి తెలియజేసిన వెంటనే వారు స్పందించి వైద్య సదుపాయ నిమిత్తం 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం మానవత్వానికి నిదర్శనం అని, భరోసా సేవలు కడు ప్రశంసనీయమని లబ్ధిదారుని కుటుంబం తరఫున భరోసా సంస్థ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని, ఈ కార్యక్రమానికి పిలవగానే విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా సంస్థ నిర్వాహకురాలు నసీమ, గర్జన, పల్లికొండ నరేష్, జేసీ, బింగి రవి, పల్లికొండ సంతోష్, గారే రవి, బింగి నరేందర్, కల్లెడ శ్రీకాంత్, శేఖర్, జోయేల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌పై మైనర్ల ప్రమాదకర ప్రయాణం

- తల్లిదండ్రుల సమక్షంలో పోలీసుల కౌన్సెలింగ్
- వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జిపై ఐదుగురు మైనర్లు బైక్ పై ప్రమాదకర ప్రయాణం చేయడంపై పట్టణ పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కుతూ, ప్రమాదకరంగా ఒకే ద్విచక్ర వాహనంపై ఐదుగురు మైనర్లు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ తోటి వాహనదారులను భయాందోళనకు గురిచేసిన సంఘటన పోలీసుల దృష్టికి వచ్చింది. ?దీనిపై స్పందించిన పోలీసులు, మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని, వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, వేములవాడ టౌన్ సి.ఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు సమక్షంలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఒకే బైక్‌పై ఐదుగురు ప్రయాణించడం వల్ల వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని, ఇది ప్రాణాలకే ముప్పని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరమని సీఐ తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇస్తే, జరిగే అనర్థాలకు, చట్టపరమైన కేసులకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వకూడదని, పట్టణంలో రాష్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన యజమానులు లేదా తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని పట్టణ సీఐ వీరప్రసాద్ స్పష్టం చేశారు.

# వన దేవతల పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్

**- బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకు సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదం ఇవ్వాలి**
**- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని జనవరి 31:**
వన దేవతల పోరాట స్ఫూర్తితోనే కేసీఆర్,, తెలంగాణ రాష్ట్రం సాధించారని పదేళ్ల కేసీఆర్ పాలనలో సుభిక్షంగా తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగిందని,, ప్రతి ఇంటికి సంక్షేమ పథకం ప్రతి ముఖంలో ఆనందం నింపినా ఘనత కేసీఆర్ దని,, యావత్తూ తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం



గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అమ్మవార్లను దర్శించుకున్నారు. జాతర కమిటి స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తోలి సిఎం కేసీఆర్ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా వర్దిలారన్నారు. రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు కష్టాలు తప్ప చేసింది ఎమి లేదని అబద్దాల హామిలిచ్చి ప్రజలను మట్లసం చేసిన ఘనత రేవంత్ దక్కుతుందన్నారు. రామగుండం నియోజకవర్గం లో రాక్షస పాలన సాగుతోందని అభివృద్ధి సాకుతో విధ్వంసం సృష్టించారని చిరు వ్యాపారులు దుకాణాలు కుల్చి వారి జీవితాలను రోడ్డుపై పడేశారన్నారు. రెండు సంవత్సరాల కాలంగా అభివృద్ధి సాకుతో కుల్చవేతలు కమీషన్ల కోసం పాలకులు పనిచేస్తున్నరని ఇక్కడ జరిగిన అభివృద్ధి శున్యం అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజల కష్టాలు ఇబ్బందులు తోలగాంటే ఇక్కడ బీ.ఆర్.ఎస్ పార్టీ మేయర్ పీఠం గెలువాల్సిన అవసరం ఉందన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ ఈ ప్రాంతానికి శ్రీరామ రక్ష అని, కార్పోరేషన్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను ప్రజలు గెలిపించి దుర్మారపు పాలనకు చరమగీతం పాడాలన్నారు. రామగుండం నియోజకవర్గం లోని సకల జనులందరికి సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ఆశీస్సులుండాలనీ ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్దిలాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయ రెడ్డి, పి.టి. స్వామి, నడిపల్లి మురళీధర్ రావు, కల్వచర్ల కృష్ణవేణీ, జనగామ కవిత సరోజిని, బాదె అంజలి, నారాయణదాసు మారుతి, అచ్చే వేణు, బోడ్డుపల్లి శ్రీనివాస్, కరవెద శ్రీనివాస్ రెడ్డి, తోకల రమేష్, ఆర్శనపల్లి శ్రీనివాస్, కోలుగూరి సాయి కుమార్ (చింటూ), ఇరుగురాళ్ల శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల పథకాలు ఏమయ్యాయో అడగండి..







**- ఆగం కాకండి ఆలోచించండి**
**- కారు గుర్తుకు ఓటు వేసి వారి కళ్ళు తెరిపించండి**
**- జోగిపేట 20వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి డిబి. నాగభూషణం**

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ తీరా అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల మాట ఏమో కానీ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఊడబీకేసిందని సంగారెడ్డి జిల్లా జోగిపేట-ఆందోలు మున్సిపల్ 20వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బరిలో ఉన్న డిబి. నాగభూషణం అన్నారు. కొనసాగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆయన 20వ వార్డులో గడపగడపకు ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి బాకి కార్డులను పంపిణీ చేస్తూ కాంగ్రెస్ ప్రజా పాలన యొక్క అబద్ధపు మోసాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ మీ మధ్యలో ఉండే నాయకుడిగా మీ ముందుకు వచ్చానని అందరికీ అందుబాటులో ఉంటూ వార్డును అభివృద్ధి పరచడమే తన లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. గత బీఆర్ఎస్ పార్టీ పాలనలో అనేక సంక్షేమ ఫలాలు, పథకాలు ఎలాంటి పైరవీలు లేకుండా మన ఇళ్లకే వచ్చాయని, పెట్టుబడి సాయం కింద రైతుబంధు, ఆడపిల్లకు పెళ్లి చేస్తే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతులకు సకాలంలో రైతుబంధు, ఎవరైనా రైతు చనిపోతే ఐదు లక్షల బీమా ఆడబిడ్డ ప్రసవిస్తే కెసిఆర్ కిట్టు లాంటి పథకాలను ప్రవేశపెట్టి దేశంలోని జనతాకెక్కిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. మాయ మాటలు చెప్పి ఆరు గ్యారెంటీలని మోసం చేసి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరోగ్యారెంటీల పథకాలపై నిలదీయాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా అబద్ధాల కాంగ్రెస్ బుద్ధి చెప్పేలా కారు గుర్తుకు ఓటు వేసి మాజీ సీఎం కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం, లక్ష్మణ్, సారా శ్రీధర్, ఖాజాపాషాతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు ప్రచారం

**- అభ్యర్థి.తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్.**

**భారతీయ వెలుగు , అందోలు**
ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం జోరుగా సాగుతుంది 4వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్ లు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను వివరిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖడసైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో కొనసాగిస్తున్న సంగతి మీ అందరికీ తెలిసిందే ఆయన దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యలను పరిష్కరిస్తూ ఇంకా ఏమి



సమస్యలు ఉన్న ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీకి ఎన్నో నిధులు కావాలన్నా తీసుకోరావడానికి ఆయన పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.వారు చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది.పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే కాలనీ తో పాటు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ లో ఉన్న 4 వార్డులు డెవలప్మెంట్ అవుతుందని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం కొనసాగింది.
ఈ కార్యక్రమంలో: కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్ , శ్రీనివాస్ యాదవ్, టీంకు గౌడ్, ఎనగండ్ల కిష్టయ్య , కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 1, 2026

# అమ్మకు అక్షరమాల ద్వారా వయోజన విద్యాభివృద్ధి,

●మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 31, 2026:



ప్రభుత్వం చేపట్టిన అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా వయోజన విద్య అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో మంచిర్యాల జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, గ్రామపంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి రామ్ రెడ్డి లతో కలిసి ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మాట్లాడుతూ అక్షరాలు దిద్ది చదువు నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదని, 15 నుండి 60 సంవత్సరాల లోపు వారందరూ చదువుకోవాలని, అప్పుడే సమాజంలో గౌరవ స్థానం లభిస్తుందని అన్నారు. ఉల్లాస్ అక్షరాస్యత కేంద్రాలకు నిరక్షరాస్యులు ప్రతి ఒక్కరు రావడమే కాకుండా చదువు నేర్చుకుని 100 రోజుల్లో అక్షరాస్యులుగా తయారు కావాలని, అక్షర వికాసం పుస్తకంలోని 16 చాప్టర్ లను 100 రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. వయోజన విద్య నేర్చుకుంటున్న మహిళా సంఘ సభ్యులు అక్షరాస్యతతో కీలక జీవన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర కేంద్రం వాలంటీర్లు శిరీష, దాసరి శ్యామల, జె డి ఎం రామచందర్, ఎ పి ఎం వెంకటేష్, సి సి లు మోహన్, కృపవర్ధ, రాజమణి, వి ఓ ఎ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

● తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 31, 2026:






ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు–కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ. లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు ముందు గా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకుగాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. 40 సంవత్సరాల లోపల ఉన్న మహిళల మ్యాపింగ్ ను వారి తల్లిదండ్రుల వివరాల ఆధారంగా చేయాలని, బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని, బ్లర్డ్ ఫొటోస్, డబుల్ ఎంట్రీలపై దృష్టి సాధించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందని, బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గద్దర్ జయంతి వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, భారతీయ వెలుగు న్యూస్ జనవరి 31



మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నీరుడు సామేలు జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ప్రజా యుద్ధ నౌక బడుగు బలహీన వర్గాల గొంతుక 1976,77, సంవత్సరాలలో స్థాపింపబడిన ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం 1033/77, రిజిస్ట్రేషన్ సంఘం వ్యవస్థాపకులలో ఒకరైన గుమ్మడి విట్టల్ రావు,,, గద్దర్ అన్న,, 77వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దె పాక, ఎల్లయ్య పాల్గొని మాట్లాడుతూ,అందరికీ సుపరిచితమైన గుమ్మడి విట్టల్ రావు,, గద్దర్ ,, పేరుతో పిలువబడ్డ ,గద్దర్ అన్న ఈ దేశంలో గొప్ప కళాకారుడు విప్లవకారుడు గుండెల్లో గుండెల్లో బుల్లెట్టు తోటి 18 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం బడుగు బలహీన వర్గాల గొంతుకై ప్రజా చైతన్యం కోసం సంస్కృతిక రాజకీయ విప్లవ కవి రచయిత గాయకునిగా ప్రత్యేక అధ్యయనాన్ని సొంతం చేసుకుని 1949 జనవరి 31న అప్పటి మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలో ఒక పేద దళిత కుటుంబంలో జన్మించి గద్దర్, తన జీవితాన్ని ప్రజల పాటగా పోరాటస్వరంగా మలిచారు 2023 ఆగస్టు 6 న ఆయన మరణించినప్పటికీ పీడిత ప్రజల గొంతుకై పోరాట స్వరమే ఆయన వారసత్వం ఎప్పటికీ జీవించే ఉంటుందని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కాలుకు గజ్జ కట్టి పట్టణాలు పల్లెలు రాష్ట్ర మొత్తం తిరిగి తన బలంతో పాటలతో జనాన్ని చైతన్యపరిచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ సూత్రాలు అనుసరించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని ఆకాంక్షించి సాధించేంతవరకు అవిశ్రాంతంగా పోరాడిన గొప్ప కళాకారుడు గద్దర్ అన్నవారికి జవహర్లార్పించాలి అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం,రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పట్ల వీరన్న మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు స్వతంత్రానికి పూర్వం పంజాబ్ రాష్ట్రంలో ఏర్పడ్డ చారిత్రక గదర్ పార్టీ పట్ల గౌరవంతో తన పేరును గద్దర్ గా మార్చుకున్న గుమ్మడి విటల్ రావు, ఇంజనీరింగ్ చదివి ఉద్యోగం చేస్తూనే అంబేద్కర్ యువజన సంఘం కోసం సంఘం వ్యవస్థాపకులైన జేబీ రాజు తో కలిసి హైదరాబాదులో రాష్ట్ర మొత్తంలో ప్రచారం చేసిన గొప్ప దళిత రత్నం తను నేతృత్వంలో జానపద కళ ను రాజకీయ చైతన్యం కి ఆయుధంగా మార్చుకొని తన నేతృత్వంలో జననాట్యమండలి చేస్తున్నారని ద్వారా వర్గ పోరాట అవసరమని భావించి ప్రజా చైతన్యానికి తన కలను జోడించి ఎంతో చైతన్యపరిచారని అన్నారు. గద్దర్ అన్నకు భార్య విమలక్క కొడుకు సూర్యం బిడ్డ వెన్నెల ఉన్నారు ఆ చైతన్యగలన్నీ ఎప్పటికీ ఈ జనం మర్చిపోరని వారు కొనియాడా ఈ కార్యక్రమంలో దుడ్డెల రామ్మూర్తి గారు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బెజ్జ ఐలేష్ మాల మహానాడు రాష్ట్ర నాయకులు ఐతం వెంకటేశ్వర్లు జిల్లా కోశాధికారి అంబేద్కర్ యువజన సంఘం బెజ్జం ప్రేమ్ కుమార్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి పెళ్లి వెంకన్న భానోత్ భీంజి హుస్సేన్ నా కన్నా కొత్త పెళ్లి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొని గద్దర్ అన్నకు నివాళు లర్పించారు.

## బాలల సదనములను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ జనవరి 31



మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి శాలిని షాకేల్లి శనివారం జిల్లా పరిధిలోగల ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలల సదనములను సందర్శించారు. బాలల సదనము( బాలికల) ఉన్నటువంటి 28 మంది బాలికల మరియు బాలుర సదనము లో ఉన్నటువంటి 30 మంది బాలుర సౌకర్యాలను తనిఖీ చేసి వారి బాగోగులను సంబంధిత సూపరింటెండెంట్ లను అడిగి తెలుసుకున్నారు.వంట గదులు మరియు టాయిలెట్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు.అనంతరం సబ్ జైల్ ను సందర్శించారు. సందర్శనలో భాగంగా న్యాయవాదులు లేనివారు ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరఫున ప్రతివారం కారాగార సందర్శనకు వస్తున్నటువంటి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణను సంప్రదించవచ్చు అన్నారు.జైల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## క్యాట్ లెవెల్--2 పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం

భారతీయ వెలుగు న్యూస్ జనవరి 31 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి



హుజూర్ నగర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవెల్--2 పోటీ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చి ఘన విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని పేర్కొన్నారు.

మ్యాట్ (మ్యాథ్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్) విభాగంలో శ్రీవల్లి, చరిత, జగదీష్, గీర్వాణి అనే నలుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రూ.1000 నగదు బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ పొందారని తెలిపారు.

అదేవిధంగా చాట్ (కెమిస్ట్రీ ఆప్టిట్యూడ్ టెస్ట్) విభాగంలో నామ జోష్, శ్రీనిధి, సౌమ్యశ్రీ, ధీరజ్ సాయి, శాన్విక, చేతన్ శ్రీవత్సవ అనే ఆరుగురు విద్యార్థులు రూ.1000 నగదు బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ సాధించారని వెల్లడించారు. మరో 36 మంది విద్యార్థులు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు పొందారని చెప్పారు.

ఈ సందర్భంగా పోటీ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులను డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు ప్రియాంక, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, గురవయ్య, హనుమ, మాలకొండయ్య, బత్తిని శ్రీనివాస్, గోవర్ధన్ గురువారం అభినందించారు.

కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల సమిష్టి ప్రయత్నమే కారణమని ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రతిభ చాటేలా విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# పదవి విరమణ చేసిన అగ్రహారం ఈవో

భారతీయ వెలుగు న్యూస్ జనవరి 31 రాజన్న



వేములవాడ మండలం అగ్రహారం ఆంజనేయ స్వామి జూనాగారపు శ్రీనివాస్ పదవీ విరమణ ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పాల్గొన్నారు జూ శ్రీనివాస్ గత 36 సంవత్సరాల నుంచి దేవాదాయ శాఖలో అంచలంచెలుగా పనిచేస్తూ జూ రిటైర్మెంట్ అయినారు ప్రతి ఉద్యోగి ఉద్యోగ కాలంలో చేసిన మంచి పనులు అతని పేరు ప్రతిష్టలు నిలబెడతాయి అని అన్నారు నాగారం శ్రీనివాస్ ఆంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధి పరచడంలో విశేష కృషి చేశారు రిటైర్మెంట్ తర్వాత కూడా సేవలో అవసరమైనచో సూచనలు సలహాలు మిగతా సిబ్బందికి అందించాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానాన్ని టెంపుల్ సిటీ గా అభివృద్ధి చేసుకుంటున్నాము ఆ కార్యక్రమం నా ఆధ్వర్యంలో జరగడం నా పూర్వజన్మ సుకృతమని నేను భావిస్తున్నాను జుశ్రీశ్రీనివాస్ జీవితం శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయస్వామిని కోరుతున్నాను అన్నారు తదనంతరం శ్రీనివాస్ ని మిత్రులు బంధువులు ఉద్యోగులు అందరూ ఘనంగా సన్మానించారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరము ప్రతిష్టాపన చర్చ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ధ్వజమెత్తిన సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనసేన పార్టీ ఇంచార్జ్ :కోర్ర చందు నాయక్




భారతీయ వెలుగు న్యూస్ జనవరి 31.దేవరకొండ నల్గొండ జిల్లా

ప్రెస్ క్లబ్ సోమాజిగూడ హైదరాబాద్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మందిరము మద్దిమడుగు ప్రాంతంలో ప్రతిష్ట చేయకూడదు హైదరాబాద్లో సేవాలాల్ మహారాజ్ మందిరము ఏర్పాటు చెయ్యాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశంలో ఎస్టిల గిరిజన లంబాడి ఆల్ సంఘాల నాయకుల లంబాడ రాజకీయ నాయకులు ప్రొఫెసర్లు అండ్ మేధావులు పాల్గొన్నారు అనంతరం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర చందు నాయక్ మాట్లాడుతూసేవాలాల్ మహారాజ్ మందిరము మద్దిమడుగు నల్లమల అడవి ప్రాంతంలో మందిరము ఏర్పాటు చేసి యావత్ లంబాడి జాతికి అవమానిస్తున్నారని అన్నారు వెంటనే ఈ విషయం చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం మార్చుకోవాల్సిందిగా హెచ్చరించారు లేనియెడల అన్ని బంజారా సంఘాలు ఏకమై అడ్డుకుంటామని వినకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కి వ్యతిరేకంగా మా లంబాడా బిడ్డలు పని చేస్తారని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడా జాతికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం నడుస్తుందని తెలియజేస్తూ సేవాలాల్ జయంతి సెలవు దినం ప్రకటించడంలో శూన్యం గిరిజన లంబాడి ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వడంలో శూన్యం మీరిచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకుండా మాటలతోటే పబ్బం గడుపుతున్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై కోర్ర చందు నాయక్ ధ్వజం ఎత్తారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్.. సేవాలాల్ బంజారా సంఘం మహిళా అధ్యక్షురాలు సక్రి బాయి, సరిత బాయి. సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు అభిరామ్ నాయక్. మాజీ మంత్రివర్యులు ఏఐబిఎస్ఎస్ మాజీ జాతీయ అధ్యక్షులు అమర్ సింగ్ తిలావత్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నంగార బేరి లంబాడి హక్కుల పోరాట సమితి గణేష్ నాయక్, ఓయూ జేఏసీ సంపత్ నాయక్, ఓయు జెఎసి రవి నాయక్, సేవాలాల్ సేన రాంబాబు నాయక్, సేవాలాల్ సేన హుస్సేన్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం వెంకట్ బంజారా, అదిలాబాద్ భరత్ చౌహాన్, గిరిజన సంఘాల జేఏసీ అశోక్, లంబాడి హక్కుల పోరాట సమితి పుట్టంగండి శ్రీనివాస్ నాయక్, బంజారా విద్యార్థి సేన బాలు నాయక్, గిరిజన సంఘం శ్రీరామ్ నాయక్ ధర్మానాయక్ , లంబాడీల ఐక్యవేదిక బాలు నాయక్, గిరిజన శక్తి నరేష్ నాయక్, ఓయూ జేఏసీ నెహ్రూ నాయక్, వివిధ సంఘ నాయకులు మరియు జాతి పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ‘ఆపరేషన్ స్మైల్’తో 5,582 మంది చిన్నారులకు విముక్తి: అదనపు డిజిపి చారుసిన్హా



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు లక్ష్యంగా నెల రోజుల పాటు చేపట్టిన ‘ఆపరేషన్ స్మైల్– ౩××’ కార్యక్రమం ద్వారా మొత్తం 5,582 మంది చిన్నారులకు విముక్తి కల్పించినట్లు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి చారుసిన్హా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వంలో జనవరి 1 నుంచి 31 వరకు కొనసాగిన ఈ ప్రత్యేక డ్రైవ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 121 సబ్ డివిజనల్ పోలీసు బృందాలు పాల్గొన్నాయని, ఇందులో మొత్తం 605 మంది పోలీసు సిబ్బంది పనిచేశారని ఆమె వివరించారు. ఈ ఆపరేషన్‌లో మహిళా శిశు సంక్షేమ, కార్మిక, ఆరోగ్య శాఖలతో పాటు చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో వ్యవహరించినట్లు పేర్కొన్నారు. అంతకుముందు డిసెంబరు 29న నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశంలో జువైనల్ జస్టిస్ యాక్ట్, బాల కార్మిక నిరోధక చట్టాలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, అనంతరం రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు, టీ స్టాళ్ల వంటి ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టామన్నారు.

ఈ ఆపరేషన్ ద్వారా రక్షించిన వారిలో 5,108 మంది బాలురు, 474 మంది బాలికలు ఉన్నారని, వీరిలో 2,292 మంది బిహార్, ఉత్తర్ ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ సహా సుమారు 15 రాష్ట్రాలకు చెందిన వారని చారుసిన్హా వెల్లడించారు. పొరుగు దేశమైన నేపాల్‌కు చెందిన 43 మంది చిన్నారులను కూడా రక్షించినట్లు తెలిపారు. రక్షించబడిన వారిలో 4,567 మంది బాల కార్మికులుగా, 486 మంది వీధి బాలలుగా, 38 మంది భిక్షాటన చేస్తూ, మరో 491 మంది ఇతర పనుల్లో మగ్గుతూ గుర్తించబడ్డారని పేర్కొన్నారు. చిన్నారులతో పనులు చేయిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించామని, ఈ క్రమంలో 1,480 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసి 1,483 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆమె వివరించారు. అలాగే కార్మిక శాఖ ద్వారా 1,363 తనిఖీ నివేదికలు జారీ చేసి, కనీస వేతనాల చట్టం కింద నిందితులకు రూ. 41.78 లక్షల జరిమానా విధించామన్నారు. రక్షించిన వారిలో 4,978 మంది చిన్నారులను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చామని, ఆశ్రయం లేని 604 మందిని రక్షణ గృహాలకు తరలించడంతో పాటు వలస కార్మికుల పిల్లల కోసం 29 అర్బన్ బ్రిడ్జ్ స్కూళ్లలో 2,375 మందిని చేర్పించామని అదనపు డిజిపి వివరించారు. రాష్ట్రంలో బాలల అక్రమ రవాణా, వెట్టిచాకిరీని నిర్మూలించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అంకితభావంతో శ్రమిస్తుందని ఈ సందర్భంగా అడిషనల్ డిజిపి చారుసిన్హా పునరుద్ఘాటించారు.

# సైబరాబాద్ లో పోలీస్ అధికారుల పదవీ విరమణ



గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ ఆడిటోరియంలో ఈరోజు 31.01.2026న జరిగిన పదవీ విరమణ చేసిన నలుగురు పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈరోజు పదవీ విరమణ చేసిన వారిలో.. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విట్టల్ జాదవ్, కెపిహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ నజీర్ మియా, చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. కిష్టయ్య, మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహమ్మద్ అయూబ్ ఖాన్ లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రిటైర్ అయిన సిబ్బంది డిపార్ట్మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. పదవీ విరమణ చేస్తున్న అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు. విధి నిర్వహణలో వారికి వెన్నుదన్నుగా నిలిచిన పోలీసు కుటుంబసభ్యుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎంతో మందికి న్యాయం చేశామన్న సంతృప్తితో పదవీ విరమణ పొందుతున్న అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విరమణ తర్వాత కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని, అలాగే పోలీస్ శాఖకు ఎప్పుడు అవసరమైతే తమ విలువైన అనుభవాలను పంచుకోవాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఏఓ అడ్మిన్ జ్యోతి మణి, ఏఏఓ అకౌంట్స్ శ్రీనివాసరావు , ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులు, మహిళల భద్రతే ధ్యేయం



మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం 24.01.2026 నుండి 30.01.2026 వరకు పలు విస్తృత చర్యలు చేపట్టమని డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్ – ౩×× లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 110 జెజె చట్టం కేసులు నమోదు చేసి 352 మంది పిల్లలను, అంటే 340 మంది బాలురను మరియు 12 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు . సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 138 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 42 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 47 పెట్టి కేసులు నమోదు కాగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 27 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడిఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 22 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 5821 మంది ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.

అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, సైబర్ ఫ్రవశ్రీజూశ్రీఅవ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.

# ఎన్నికల కమిషనర్ ను కలిసి విజ్ఞప్తి

- **పత్రాన్నిసమర్పించినతెలంగాణ.ఆర్టీఐ మానవ హక్కుల కార్యకర్తల సంఘం సభ్యులు.**
- **ఆర్టీఐ మానవహక్కుల కార్యకర్తల సంఘం తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు దారా మౌనిక**




మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని,తెలంగాణ ఆర్టీఐ మానవ హక్కుల కార్యకర్తల సంఘం సభ్యులు అందరూ కలసిఎన్నికల కమిషనర్ ని శనివారం కలిసి ఒక అధికారిక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించడం జరిగింది.ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు మద్యం నిల్వదారులు నిర్ణయించిన పరిమితికి మించి మద్యం విక్రయాలుచేయరాదని,అదేవిధంగా ఎన్నికల రోజున సినిమా హాళ్లు, షాపింగ్ మాల్స్, బార్లు తదితర వినోద కేంద్రాలను పూర్తిగా మూసివేయాలని మా సంఘం తరఫున ఎన్నికల కమిషన్‌ను కోరడం జరిగింది. ఈ విధంగా చర్యలు తీసుకోవడం వల్ల ఓటర్ల దృష్టి మళ్లకుండా ఉండి,ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుందని మా సంఘం తరఫున ఎన్నికల కమిషన్‌కు అభిప్రాయాన్నివ్యక్తం చేయడంజరిగింది. ఈకార్యక్రమంలో ఆర్టీఐ మానవహక్కులకార్యకర్తల సంఘంతెలంగాణ రాష్ట్రంఅధ్యక్షురాలు దారా మౌనిక,వైస్ ప్రెసిడెంట్ విస్లావత్ చందర్ ,కంచరాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నర్సింహ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర అవేర్నెస్ ప్రోగ్రాం ఇన్చార్జి సాయి ప్రసాద్ ,ట్రెజరర్ సాయి వెంకట్ ,మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.తెలంగాణ ఆర్టీఐ మానవ హక్కుల కార్యకర్తల సంఘం తెలంగాణ రాష్ట్రం పాల్గొన్నారు.

## వాల్వు మరమ్మత్తుతో ఆగిన సరఫరా.. వెంటనే పునరుద్ధరించిన అధికారులు.




కుకట్‌పల్లి పరిధిలో ప్రధాన తాగునీటి పైప్‌లైన్ మెట్రో పిల్లర్ నెం. 828 వద్ద వాల్వ్ షట్టర్ అకస్మాత్తుగా విరిగిపోవడంతో రోడ్డుపై నీరు ఉప్పొంగి ప్రవహించి, వాహనాల రాకపోకల్లో ఆటంకం ఏర్పడింది.ట్రాఫిక్ పోలీసుల నుండి సమాచారం అందగానే, జలమండలి స్థానిక సీజీఎం, జీఎం, డీజీఎంలతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరి పరిస్థితి సమీక్షించారు.జలమండలి ట్రాన్స్‌మిషన్ విభాగం, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేస్తూ తక్షణమే నీటి సరఫరాను నిలిపివేసి, మరమ్మతులు చేపట్టారు. అనంతరం నీటి సరఫరాను సాధారణ స్థితికి పునరుద్ధరించారు.ఈ ఘటన కారణంగా ఓఎం డివిజన్––9 పరిధిలోని కుకట్‌పల్లి, బాలాజీ నగర్ మరియు భాగ్యానగర్ ప్రాంతాల్లో ఉన్న సుమారు 3000 కనెక్షన్లకు తాత్కాలికంగా నీటి సరఫరా ఆలస్యం జరిగింది. ప్రస్తుతం నీటి సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి చేరింది.

## ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు



హైదరాబాదులో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. నాంపల్లి లో అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ ని శనివారం నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా ఇటువంటి ఆధునిక మల్టీ పార్కింగ్ కాంప్లెక్సు మరిన్ని హైదరాబాదులో రావాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్మనీ టెక్నాలజీ తో ఏర్పాటుచేసిన ఈ 15 అంతస్తుల పార్కింగ్ కాంప్లెక్స్ నగర ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర పబ్లిక్ ఎంటర్ప్రైజెస్, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి శ్రీ మహమ్మద్ అజరుద్దీన్ మాట్లాడుతూ ఇటువంటి ఆధునిక పార్కింగ్ కాంప్లెక్స్ ల వల్ల హైదరాబాదులో పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ఫీజు తో ఇటువంటి పార్కింగ్ కాంప్లెక్స్ రావడం అవసరమని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో +ఎవీజ మేయర్ విజయలక్ష్మి ఆర్. గద్వాల్, +ఎవీజ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి,
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్) ఎన్వీఎస్ రెడ్డి,
జంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, హైదరాబాద్ మెట్రో రైల్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంప్లెక్స్‌లోని థియేటర్ స్క్రీన్లు మరియు ఇతర సౌకర్యాలను వారు సందర్శించారు.
౹ఐౠ ప్రాజెక్ట్ దెవలపర్లు డాక్టర్ కె. హరికిషన్ రెడ్డి, భావన రెడ్డి స్వాగతం పలికారు.

# గుర్తుతెలియని మహిళమృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లోని ఒకటో నెంబర్ ప్లాట్ఫామ్ రెతిఫైల్ బస్టాండ్కి వెళ్లే మార్గం సమీపంలో గల లిఫ్టు వద్ద దాదాపు 40–45 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని మహిళ గుర్తుతెలియని అనారోగ్య కారణాలతో సహజ మరణం చెందింది మృతురాలి వద్ద ఎటువంటి గుర్తింపు పత్రాలు లేవు మృతురాలు గత కొంతకాలంగా రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ తిరుగుతుంటుంది మృతురాలు వివరాలు తెలిసినవారు సికింద్రాబాద్ రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ గారి ఫోన్ నెంబర్ 8712658581, లేదా దర్యాప్తు అధికారి ఫోన్ నెంబర్ 9666280808 కి గాని సమాచారం అందించవలసిందిగా



# 2వ వార్డులో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న ప్రతాప్ రెడ్డి

» కౌన్సిలర్ అభ్యర్థి గోలి మమత సంతోష్ ఇంటింటి ప్రచారం



**గజ్వేల్ జనవరి 31, భారతీయ వెలుగు**
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 2వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోలి మమత సంతోష్ శనివారం వార్డులో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్ డి సి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 2 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన గోలి మమత సంతోష్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు, సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న గోలి మమత సంతోష్ కు ఓటు వేయాలని వార్డ్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతారని, బిఆర్ఎస్ హయాంలోనే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి చెందిందని, ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు, అనంతరం గోలి మమత సంతోష్ మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో గజ్వేల్ నియోజకవర్గం దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని గుర్తుచేశారు. గజ్వేల్ రూపురేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు.2 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నామని భారీ మెజారిటీతో గెలిపిస్తే వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జండా ఎగరడం - ఆంక్ష రెడ్డి

» 6 వ వార్డ్ లో జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**గజ్వేల్ జనవరి 31, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గాడిపల్లి నవ్య శ్రీ కి మద్దతుగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 6వ వార్డును కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం తథ్యమని అన్నారు. వార్డులో సిసి రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వార్డులో దవాఖాన లేకపోవడం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఎన్నికల అనంతరం వార్డులో తప్పకుండా బస్తీ దవాఖాన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావచ్చని భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవ్య శ్రీ ని భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు,అలాగే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు,ప్రజలు కాంగ్రెస్ పార్టీవైపు ఉన్నారని, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, దాచారం సర్పంచ్ చెన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి,గాడిపల్లి శ్రీనివాస్,జాకీర్, రాజేశ్వర్ రెడీ, సత్తయ్య, వినయ్, జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఇండీస్ మిల్లెట్స్ సిరి ధాన్యాల హోటల్ ప్రారంభం





**గజ్వేల్ జనవరి 31, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో భద్ర డైనిక్ సెంటర్ ఆపోజిట్ లో నూతనగా ఏర్పాటు చేసిన ఇండీస్ మిల్లెట్స్ సిరి ధాన్యాల హోటల్ లో స్వచ్ఛమైన దేశియ ఆవుపాలతో తాటి బెల్లం చాయి కాఫీ మరియు డీ టాక్సిన్ జ్యూస్ ఏబిసి ఉసిరి కలిపిన బూడిద గుమ్మడికాయ జ్యూస్ తాటి బెల్లంతో డ్రై ఫ్రూట్ రాగి జావా సిరిధాన్యాల లో తయారుచేసిన మిల్లెట్ ఇడ్లీ వడ దోష పూరి చపాతి ఉప్మా మిల్స్ కాంబో వంటి కొర్రలు సామాలు అండు కొర్రలు ఉదాలు అరికలు రాగులు సజ్జలు జొన్నలు మన దగ్గర అందుబాటులో ఉందను ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యం ,శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యంగా ఉండడానికి నాణ్యత మైన ఫుడ్ ని అందించాలని లక్ష్యంతో ముందుకు తీసుకొచ్చాము ఎలాంటి కెమికల్ లేకుండానే పాతకాలంలో తినే రాగి జొన్న రొట్టెలు తినేవారు ఇప్పుడు అలాంటి భరణి ముందుకు తీసుకొచ్చాం ఇప్పుడు ఉన్న కాలంలో మనం తినే ఆహారం ఏదైనా సరే సైడ్ ఎఫెక్ట్ రావడం చాలా ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి మనం నాణ్యత మైన ఫుడ్ అందించాలని ఉద్దేశంతో తీసుకురావడం జరిగిందని తెలిపారు ఇది మన గజ్వేల్ పట్టణ ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు

# గజ్వేల్ ప్రభుత్వ అటానామస్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా -

» డాక్టర్ నిఖత్ అంజుమ్



**గజ్వేల్ జనవరి 31, భారతీయ వెలుగు**
స్థానిక గజ్వేల్ ప్రభుత్వ అటానామస్ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 3 వ తేదీన(మంగళవారం) జాబ్ మేళా ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హైదరాబాద్ కి చెందిన జశీష్ఘుఅవివ కంపెనీలో ఉద్యోగాలకి 2023, 2024, 2025 సంవత్సరాలలో దీ.ాషి. (ద్గీజ) , దీ.ాషి. (వ్రీజ) ఐవస్త్రతీవవ ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ఆమె తెలిపారు. ఇందులో ఎంపికైన వారికి నెలకి 18,000 పైగా జీతం ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ జిరాక్స్ కాపీ లతో ఫిబ్రవరి నెల 3 న ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరు కావాలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాల టీఎస్కేసి మెంటర్ జబ్బర్ 9396421849 సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

# కుత్బుల్లాపూర్ డివిజన్ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ

– కాలనీ నాయకులతో సమావేశమైన కార్పొరేటర్ కే.ఎం. గౌరిష్ -- భవిష్యత్ కార్యాచరణ, ఎన్నికల వ్యూహాలపై కీలక సూచనలు



**కుత్బుల్లాపూర్, జనవరి 31 భారతీయ వెలుగు**
131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై స్థానిక కార్పొరేటర్ కే.ఎం. గౌరిష్ విస్తృత స్థాయి చర్చ నిర్వహించారు. నేడు నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ కాలనీలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొని తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గౌరిష్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఇప్పటికే చర్యలు చేపట్టామని, ఇంకా మిగిలిన పనులను దశలవారీగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీల్లో ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని వేగంగా పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి కాలనీ నాయకుడు బాధ్యతగా వ్యవహరించి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.
సమావేశంలో రాబోయే ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీ బలోపేతం, ప్రజలతో మరింత దగ్గరగా ఉండే విధానాలపై కూడా సుదీర్ఘంగా చర్చ జరిగింది. కుత్బుల్లాపూర్ డివిజన్‌లో పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని గౌరిష్ పిలుపునిచ్చారు.
ఈ సమావేశం డివిజన్ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే విధంగా సాగిందని కాలనీ నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలపై కార్పొరేటర్ చూపుతున్న చొరవ పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

# జి. హెచ్.ఎం.సి కౌన్సిల్ సమావేశంలో కుత్బుల్లాపూర్ సమస్యలపై గళం ఎత్తిన కార్పొరేటర్ రావుల శేషగిరి

– మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ





**కుత్బుల్లాపూర్, జనవరి 31: భారతీయ వెలుగు :**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన కీలక సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కార్పొరేటర్ రావుల శేషగిరి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మౌలిక సదుపాయాలు, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా, శానిటేషన్ నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి కార్పొరేటర్ రావుల శేషగిరి వివరించారు. కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన సమస్యలపై నిరంతరం పోరాడుతానని తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ కూడా నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశం ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి పనులకు దారి తీయనున్నదని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 16వ వార్డులో నాయిని సత్యలక్ష్మి యాదగిరి ఇంటింటి ప్రచారం



**గజ్వేల్ జనవరి 31, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి నాయిని సత్యలక్ష్మి యాదగిరి శనివారం ఇంటింటి ప్రచారం విస్తృతంగా పర్యటించి, ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రజలను నేరుగా కలుస్తూ తనకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సారధ్యంలో, వారి సూచనలతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని, గతంలో గజ్వేల్ ఉప సర్పంచ్ గా మరియు ఎంపీపీగా ప్రజలకు అనేక సేవలు అందించిన విషయాన్ని గుర్తుచేశారు. గతంలో రెండుసార్లు ఇదే మున్సిపాలిటీ కౌన్సిలర్ గా పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ, నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నామని ఈసారి వార్డు ప్రజలు సానుకూలంగా స్పందించి, తమని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో ఉన్న ప్రజా సమస్యలను తమ సొంత సమస్యలుగా భావించి, ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుపేదలకు ఉచిత విద్యుత్, ఇంటింటికి సన్న బియ్యం వంటి పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయని, ఈ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాజిద్ , నాగరాజు, నేత,సమీర్, మహమ్మద్ జలాలుద్దీన్, జుబేర్, నాయిని తిరుపతి, అల్వాల మహేందర్, సిద్దాల సామి, ప్రశాంత్ గౌడ్, శేఖర్ నాయిని, అల్వాల ప్రియాంక, అల్వాల అనూష, కొండ ప్రవీణ్ కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గజ్వేల్ లో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవం







**గజ్వేల్ జనవరి 31, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుండగా, శనివారం అభిషేకం, హోమం కుంకుమార్చనలు పారాయణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లి ఆలయ సముదాయంలో మహిళలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, అమ్మవారి నామ స్మరణతో మార్మోగింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు గౌడ సంఘం ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు గజ్వేల్ గౌడ సంఘం అధ్యక్షులు లింగంగారి రాజా గౌడ్.గౌడ్ సంఘం కమిటీ చైర్మన్ పంజాల గణేష్ గౌడ్,రాజశేఖర్ శర్మ పంతులు మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా లోక కళ్యాణార్థమై ప్రతి ఏటా జాతర మహోత్సవాలు, వార్షికోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదస్ శ్రీనివాస్ మొనగారి రాజు, ఫేమ్ కుమార్,గాజుల చంద్రమౌళి,పంజాలా రాజు గౌడ్,కృసారం కోండల్ రేడ్డి,
నర్సింగ్ రావు , అమ్మవారి దర్శించుకుని పూజలు నిర్వహించారు గౌడ కమిటీ సంఘం పంజాల రాజమల్ల గౌడ్, జంగం బలరాం గౌడ్, సంగీతం అశోక్ గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, పంజాల నరేష్ గౌడ్, గుర్రం దేవేందర్ గౌడ్, సంగుపల్లి తిరుపతి గౌడ్, సంగుపల్లి నర్సింలు గౌడ్, నక్క రేగొండ గౌడ్, బాలయ్య గారి స్వామి గౌడ్, అంకురి గణేష్ గౌడ్, తాలా నాగరాజు గౌడ్, జంగం శ్రీనివాస్ గౌడ్, బబ్బురి స్వామి గౌడ్, బొజ్జ నర్సాగౌడ్ చాణిగంటి సత్యనారాయణ గౌడ్ లింగం గారి రాజు గౌడ్ లింగం గారి యాద గౌడ్ బెల్దే రామ గౌడ్ పంజాల మహేష్ గౌడ్ జంగం బాలష్ గౌడ్ చంద్ర గౌడ్ లక్ష్మీ నరసయ్య గౌడ్ తుక్క రాములు గౌడ్ పంజాల అశోక్ గౌడ్ తుర్ర చిన్న రాజా గౌడ్ పుర్ర నరసింహులు గౌడ్ లింగం గారి వినయ్ గౌడ్, కొత్తపల్లి నరసింహులు గౌడ్ కొత్తపల్లి ప్రసాద్ గౌడ్ గచ్చు బాయ్ వెంకట్ గౌడ్ పాల రమేష్ గౌడ్, రాయప్రోలు మల్లికార్జున్ గౌడ్ గౌడ సంఘం కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నిజాంపేట్‌లో శ్రీ మల్లన్న స్వామి జాతర ఏర్పాట్లపై ఒగ్గు పూజారులతో చర్చ

» ఒగ్గు పూజారులకు పట్టు వస్త్రాలు సమర్పించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



**నిజాంపేట్, జనవరి 31 భారతీయ వెలుగు**
నిజాంపేట్ ప్రాంతంలో వెలసిన శ్రీ మల్లన్న స్వామి దేవాలయంలో నిర్వహించనున్న జాతర కార్యక్రమ ఏర్పాట్లపై ఒగ్గు పూజారులతో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. జాతరను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా సమగ్రంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కోలన్ నీలా గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఒగ్గు పూజారులకు పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక గౌరవం అందజేశారు. శైవ సంప్రదాయ పరిరక్షణలో ఒగ్గు పూజారుల పాత్ర ఎంతో విశిష్టమైనదని, శ్రీ మల్లన్న స్వామి జాతరలో వారి సేవలు భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగిస్తాయని ఆమె పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నాగరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. భక్తుల సహకారంతో, సంప్రదాయ విలువలను కాపాడుతూ జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఘనంగా కుత్బుల్లాపూర్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు

**– రాజస్థానీ విశ్వకర్మ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పూజలు -- కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు**

**కుత్బుల్లాపూర్, భారతీయ వెలుగు**
రాజస్థానీ విశ్వకర్మ సమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్‌నగర్ 290 డివిజన్, జె.కే.నగర్ ప్రాంతంలో విశ్వకర్మ జయంతిని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శిల్పకళ, కర్మయోగం, సృష్టి శక్తికి ప్రతీక అయిన విశ్వకర్మ దేవుని జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని నేమిచంద్ జీ, సియారాం జీ, దేవకరణ్ జీ, తేజరాజ్ జీ, నారాయణ్ జీ, సాగర్ జీ, సి.ఎల్. శర్మ జీలు సంయుక్తంగా ఏర్పాటు చేసి విజయవంతంగా



నిర్వహించారు. కార్యక్రమానికి విశేష స్పందన లభించగా, సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లా రెడ్డి , పార్టీ అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్ , హనుమాన్ జీ హాజరై విశ్వకర్మ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విశ్వకర్మ దేవుడు కార్మికులు, శిల్పకారులకు ఆదర్శమని, ఆయన ఆశీస్సులు సమాజమంతటికీ కలగాలని ఆకాంక్షించారు.
సమాజ అభివృద్ధిలో కార్మిక వర్గం కీలక పాత్ర పోషిస్తుందని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు. సంప్రదాయాలను కాపాడుతూ భావి తరాలకు సంస్కృతి విలువలను అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, రాజస్థానీ విశ్వకర్మ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి భావంతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**» నిజాంపేట్‌లో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల నిరసన -- రాథోడ్ సంతోష్ పిలుపు**

**నిజాంపేట్, జనవరి 31 భారతీయ వెలుగు**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిజాంపేట్ అడ్డ బి.సి.డబ్ల్యూ కార్మికులు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు బాచుపల్లి మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్మిక వర్గం రక్తమాంసాలతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను




తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను కాలరాస్తోందని తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసన వ్యక్తం చేసే హక్కు, సమ్మె చేసే హక్కులపై ఉక్కుపాదం మోపే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సవరణ చట్టం--2025, విబిజి--రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో వంద శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ అనుకూల విధానాలతో కార్మికులను నిరాయుధులను చేసి పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్ల అమలును ఇప్పటివరకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలతో అడ్డుకున్నామని, అవి పూర్తిగా రద్దయ్యే వరకు సమరశీల పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బాచుపల్లి మండలంలోని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులు సంపూర్ణ మద్దతు ఇచ్చి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.
ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు నాగభూషణ్‌తో పాటు నిజాంపేట్ అడ్డ కార్మికులు నర్సింహ, దత్తు, జగన్, శ్రీను, రాములు, ధనరాజు, దాస్, శ్రీనివాస్, నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ భవ్యాస్ ఆనందంలో వైభవంగా 22వ బ్రహ్మోత్సవాలు

**– ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ -- ఉత్సవాల్లో వెల్లివిరిసిన భక్తిశ్రద్ధ**

**నిజాంపేట్, జనవరి 31: భారతీయ వెలుగు**
నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని భవ్యాస్ ఆనందం అపార్ట్‌మెంట్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవాలను భవ్యాస్ ఆనందం డైరెక్టర్ శ్రీ వి. ఆనంద ప్రసాద్, అపార్ట్‌మెంట్ నివాసితుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్



యాదవ్ , మాజీ కార్పొరేటర్ రజిత రవి కాంత్ , నాయకులు ప్రవీణ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అతిథులు మాట్లాడుతూ, భవ్యాస్ ఆనందం అపార్ట్‌మెంట్‌లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సద్భావనలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవ్యాస్ యూత్ సభ్యులు సందీప్ రెడ్డి, హేమంత్, రామకృష్ణ, సీతారామ రావు, దుర్గారెడ్డి తదితరులు చురుకుగా పాల్గొన్నారు. అలాగే అపార్ట్‌మెంట్‌కు చెందిన పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పుష్పాలంకరణతో సుందరంగా అలంకరించగా, భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# ఘనంగా మాదాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీ ప్రారంభం..

**» 16 టీంలతో పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్**
**» సీత రాజు యాదవ్....**
**» (ఎంపిఎల్) 2026 కప్ తో గ్రామ క్రీడాకారులకు ప్రోత్సాహం..**
**» గ్రామంలో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారు**
**» గ్రామంలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే క్రికెట్ పోటీలు..**







**మాదాపూర్ (తుర్కపల్లి)ప్రతినిధి జనవరి 31 భారతీయ వెలుగు**
మాదాపూర్ గ్రామంలోనీ యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని. మాదాపూర్ గ్రామ సర్పంచ్ సీత రాజు యాదవ్ పేర్కొన్నారు.. మాదాపూర్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామిమహాజాతర సందర్భంగా శనివారం మాదాపూర్ గ్రామంలో స్నేహ పూర్వక పోటీలో భాగంగా మాదాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ క్రికెట్ పోటీల్లో మాదాపూర్ గ్రామంలోని దాదాపు 200 మంది యువకులు ముందుకు వచ్చి క్రికెట్ పోటీల్లో పాల్గొన్నారు దీంతో క్రికెట్ పోటీల్లో 16 టీంలతో పోటీలు ప్రారంభించారు. ఈ పోటీల్లో శనివారం జరిగిన ఓట పోటీ, హోరాహోరీతో సాగిన క్రికెట్ మ్యాచ్ లో ఎనిమిది జట్లు పరాజయం కాగా. 8 జట్లు విజయం సాధించాయి. ఆదివారం జరిగే క్రికెట్ పోటీల్లో ఎవరు విజేత ఎవరు పరాజితులో తేలనుంది.. ఈ సందర్భంగా. సర్పంచ్ ఉప సర్పంచ్, మాజీ సర్పంచ్, గ్రామ యువజన నాయకులు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా ఈ మాదాపూర్ ప్రీమియం క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ పోటీలకు మాదాపూర్ గ్రామంలోని యువత ఎక్కువ ఆసక్తి చూపడం పోటీల్లో పాల్గొనడం మాదాపూర్ గ్రామంలోని యువత క్రీడనైపుణ్యానికి సజీవ సాక్ష్యం అని వారు పేర్కొన్నారు , గ్రామంలో జరిగే క్రీడా పోటీల్లో. క్రీడా నైపుణ్యం ఉన్న క్రీడాకారులు తమ ప్రతిభ కనబరుస్తారని. వారు పేర్కొన్నారు. ఈ పోటీలతో గ్రామ మండల జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి. నేటి యువత మన మాదాపూర్ గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని. వారు ఆకాంక్షించారు గ్రామీణ ప్రాంతంలో క్రీడా ప్రతిభ కలిగిన యువతకు ప్రభుత్వం నుంచి కూడా ప్రోత్సాహం ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్టులకు ఫస్ట్ సెకండ్ తో పాటు బెస్ట్ అవార్డు కూడా ఇవ్వనున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ క్రికెట్ పోటీల నిర్వహణకు బిఆర్ఎస్ నేత గట్టు నిఖిల్ తో పాటు గ్రామ యువజన నాయకులు,సహాయ సహకారాలు అందించడం శుభ పరిణామం గ్రామ యువత హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో. గ్రామ ఉపసర్పంచ్ మంగ్యా నాయక్ మాజీ సర్పంచ్, భర్త యాట పెంటయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,యువజన నాయకులు విటల్ శర్మ, లింగంపల్లి విజయ్, పలుగుల శ్రీనివాస్ బొమ్మ రవీందర్, బొమ్మ అమరేందర్, గడ్డమీది, నిఖిల్ గౌడ్ సుంకరీ బాలరాజ్, గడ్డమీద మురళి, గడ్డమీద వెంకటేష్, మంగలి ఆంజనేయులు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# గ్రామ ప్రజల సమస్యల ఎజెండాగా కదం తొక్కిన సర్పంచ్ ఉప సర్పంచ్..

**. గెలుపొందిన పాలకవర్గ నేతలు గ్రామ సమస్యల ఎజెండాగా ముందుకు..**
**గ్రామంలోని ప్రధాన సమస్యలను ప్రణాళిక బద్ధంగా తీర్చడమే లక్ష్యం..**
**మాదాపూర్ రహదారి నుండి నాగాయి పల్లి రోడ్డు మరమ్మత్తులు ప్రారంభం..**
**గ్రామ ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఉడుతనాగుల్ మూలమలుపు రోడ్డుకు మోక్షం..**
**గ్రామ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే మా లక్ష్యం..**
**సీత రాజు యాదవ్. మంగ్యా నాయక్**





# మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ ఒకరోజు జైలు శిక్ష

**» మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 04 మందికి 31,500/- వేల జరిమానా**
**» మొత్తం జరిమానా 61,500/- డబ్బులు**
**» గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి**



**గజ్వేల్ జనవరి 31, భారతీయ వెలుగు**
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 06 గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి 04 గురికి 31,500/- రూపాయల జరిమానా, మరో ఇద్దరికి ఒకరోజు జైలు శిక్ష విధించారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన (06) మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 30,000/-ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు

# అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**» సర్పంచ్ బోయిని రమేష్**





**చిగురుమామిడి. జనవరి 31 భారతీయ వెలుగు**
సమ్మక్క-సారలమ్మ తల్లుల ఆశీస్సులతో ముదిమాణిక్యం గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ ఆకాంక్షించారు. శనివారం రోజున మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మొక్కి వేడుకున్నారు. కోహెడ మండలం తంగళ్ళపల్లిలో జరిగిన సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని బెల్లం సమర్పించి భక్తిని చాటుకున్నారు. తదనంతరం ఆలయ కమిటీ సన్మానించడం జరిగింది. ఆయన వెంట కరీంనగర్ జిల్లా ఫిషరీస్ సొసైటీ డైరెక్టర్ జక్కుల బాబు. మాజీ వార్డు సభ్యులు శనగొండ రవీందర్. జక్కుల స్వామి. దుస్స మోహన్ దాస్ లు ఉన్నారు.

# దుండిగల్ సర్కిల్‌లో ఉచిత రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం

**» 246 కుక్కలకు ఉచిత టీకాలు -- 8 కుక్కలు ఏబీసీ సెంటర్‌కు తరలింపు**




**దుండిగల్, జనవరి 31భారతీయ వెలుగు**
దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో, బ్లూ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో బౌరంపేట వార్డు పరిధిలో వీధి కుక్కలు మరియు పెంపుడు కుక్కల కోసం ఉచిత రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం శనివారం విజయవంతంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మొత్తం 246 కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సినేషన్ టీకాలు అందజేశారు. అదేవిధంగా, ఆరోగ్య సంరక్షణ అవసరమున్న 8 కుక్కలను ఏబీసీ (ఆనిమల్ బర్త్ కంట్రోల్) సెంటర్‌కు తరలించారు. అక్కడ ఆయా కుక్కలకు స్టెరిలైజేషన్‌తో పాటు అవసరమైన వ్యాక్సినేషన్ చికిత్సలు అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ మాట్లాడుతూ,"ప్రజారోగ్య పరిరక్షణతో పాటు జంతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, దుండిగల్ సర్కిల్ పరిధిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత రేబిస్ వ్యాక్సినేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ వెటర్నరీ డాక్టర్ డాక్టర్ శైలజ, బ్లూ క్రాస్ సొసైటీ మేనేజర్ కుమారి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పెంపుడు కుక్కలకు టీకాలు వేయించుకోవడం విశేషం.

# తెలంగాణ మహిళల అండర్--19 క్రికెట్ జట్టుకు వేముల జనిక్ష ఎంపిక

**– కుత్బుల్లాపూర్ బీజేపీ తరఫున అభినందనలు; భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్ష**

**జీడిమెట్ల, జనవరి 31 భారతీయ వెలుగు**
భారతీయ జనతా పార్టీ జిల్లా ఓబీసీ సెక్రటరీగా, జీడిమెట్ల మాజీ జనరల్ సెక్రటరీగా సేవలందించిన వేముల రమేష్ కూతురు వేముల జనిక్ష తెలంగాణ రాష్ట్ర మహిళల అండర్--19 క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గర్వకారణంగా నిలిచింది. ఎన్నో సంవత్సరాల కఠిన సాధన, అంకితభావం, క్రమశిక్షణతో ఈ గొప్ప విజయాన్ని సాధించిన వేముల జనిక్షను కుత్బుల్లాపూర్ భారతీయ జనతా పార్టీ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని నాయకులు ఆకాంక్షించారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ క్రీడారంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పులి బలరాం, నల్ల జై శంకర్ గౌడ్, హరి తదితరులు పాల్గొని వేముల జనిక్షను అభినందించారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131